నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 03 మే 2024 పేజీలు 16


## ప్రింటింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయండి

- జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి అన్ని జిల్లాలకు పంపేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. గురువారం నగరంలోని ఎన్‌ఆర్‌పేటలోని ప్రభుత్వ ప్రాంతీయ ముద్రణ కార్యాలయంలో సాధారణ ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్‌పేపర్ల ప్రింటింగ్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో మిగతా 2లో


పరిశీలిస్తున్న కలెక్టర్ జి.సృజన

## పించన్ కోసం
# వృద్ధుల అగచాట్లు



పించన్ కోసం ఖాతాదారుల సేవా కేంద్రం వద్ద నిరీక్షిస్తున్న పించన్‌దారులు

- గంటల తరబడి బ్యాంకుల్లో నిరీక్షణ
- చంద్రబాబు కుట్రలకు తీవ్ర ఇబ్బందులు పడ్డ పింఛన్‌దారులు
- ఈసి ఆదేశాలతో పింఛన్‌దారులకు బ్యాంకు ఖాతాల్లో జమ
- పింఛన్ కోసం క్యూలో నిలుచోని అవస్థలు పడ్డ వృద్ధులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** నెల 1వ తేదినే ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే వారికి జీతాలు ఎలా జమ అవుతున్నాయో అదే విధంగా రాష్ట్రంలోని పించన్‌దారులకు కూడా వాలంటీర్ల ద్వారా పించన్ డబ్బులను 1వ తేదినే ఉదయాన్నే ఇంటికి వచ్చి మరీ వాలంటీర్ అందించేవారు. అయితే టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు వాలంటీర్ల సేవలను నిలిపివేయాలని కోరుతూ కోర్టును ఆశ్రయించడంతో ఒక్కసారిగా కోర్టు వాలంటీర్ల విధులు నిర్వహించకుండా ఉండాలని ఆదేశాలు రావడంతో ప్రతి నెల ఇంటి వద్దనే సమయానికి పించన్ అందుకునే పించన్‌దారుల కష్టాలకు తెరతీయడం జరిగింది. వాలంటీర్లు వారి విధులను నిలిపివేయడంతో వృద్ధులు, పించన్‌దారులు ఒక్కసారిగా గగ్గోలు పెడుతున్నారు. ఏప్రిల్ నెల ఏదో విధంగా సచివాలయాల ద్వారా పంపిణీ జరిగినా అవికూడా పించన్‌దారులు అనేక ఇబ్బందులు పడ్డారు. తీరా మే నెల కూడా పించన్లు బ్యాంకుల ద్వారా వారి ఖాతాలలో జమ చేయాలని ఆదేశాలు రావడంతో ఇక మిగతా 2లో

# కోట్ల సూర్యకు చేదోడుగా కేఈ ప్రభాకర్

- ప్యాపిలిలో ప్రచారం ప్రారంభం
- కె.యి ప్రభాకర్ రాకతో టీడీపీ శ్రేణుల్లో హుషారు
- కోట్లకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న కె.యి ప్రభాకర్
- కోట్ల విజయానికి కృషి చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి కె.యి క్రిష్ణమూర్తి తన వర్గానికి సూచన
- కోట్ల,కె.యి,ధర్మారం వర్గాలు కలయికతో డోన్‌లో విజయానికి తిరుగులేదని భావిస్తున్న టీడీపీ శ్రేణులు
- అప్రమత్తంగా ప్రచారాలు నిర్వహించి కోట్ల విజయానికి పాటుపడతామంటున్న టీడీపీ కార్యకర్తలు


టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్లతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న కె.యి ప్రభాకర్

**డోన్, మజర్ న్యూస్ :** మాజీ మంత్రి, డోన్ మాజీ శాసనసభ్యులు కేఈ ప్రభాకర్ రాకతో నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ శ్రేణులో హుషారు రెట్టింపు అయింది. ఇప్పటికే మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి డోన్‌లో కొద్దిరోజులు మకాం వేసి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తమ వర్గం వారిని పిలిపించి టిడిపి అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డిని గెలిపించే బాధ్యత మీదేనంటూ సూచించారు. తాజాగా ఆయన సోదరుడు, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ గురువారం డోన్‌లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించి అనంతరం పార్టీ అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డికి మద్దతుగా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇటీవల రెండు దఫాలు ప్యాపిలి మండలంలో టిడిపిలోని ఇరు వర్గాల మధ్య ఉద్రిక్తత చోటు చేసుకున్న విషయం తెలిసిందే. దీని కారణంగానే ఆయన మొదట తన ప్రచారాన్ని ప్యాపిలి మండలం నుంచే ప్రారంభించారని భావిస్తున్నారు. ప్యాపిలి మండలంలో తెలుగుదేశం పార్టీ ఇప్పుడిప్పుడే బలం పుంజుకుంటున్న తరుణంలో కేఈ ప్రభాకర్ రావటం మరింత ఉత్సాహం ఇస్తుందని టిడిపి శ్రేణులు పేర్కొంటున్నాయి. ప్యాపిలి మండలం ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలతో కూడిన, అలాగే అతిపెద్ద మండలం అని వారంటున్నారు. ఈ మండలంలో టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య ప్రచారాన్ని ప్రస్తుతం నిర్వహిస్తున్నారు. మండలంలో కేఈ వర్గం బలియాంగా ఉంది. గతంలో కోట్ల, కేఈ వర్గాల మధ్య వైరం ఉన్న సమయంలో ఇరువర్గాల మధ్య నిత్యం ఘర్షణలు చోటు చేసుకునేవి. అయితే ఐదేళ్ల కిందట ఇరువర్గాలు ఏకం కావడంతో చాలా గ్రామాల్లో రెండు వర్గాలు కలిసి పని చేస్తున్నప్పటికీ మరికొన్ని గ్రామాల్లో మాత్రం గతంలో ఉన్న విభేదాలు అలాగే కొనసాగుతున్నాయి. దీని కారణంగా టిడిపికి మెజారిటీ విషయంలో కొంత సందిగ్ధత ఏర్పడింది. అంతేగాక ఇటీవల కేఈ ప్రభాకర్ వైసీపీలో చేరుతున్నారని జోరుగా ప్రచారం సాగింది. ఈ వార్తలను ఆయన ఖండించకపోవడంతో కేఈ ప్రభాకర్ వర్గం కొంతకాలంగా టిడిపి ప్రచారానికి దూరంగా ఉంది. అయితే ఆయన వైసీపీలో చేరకుండా టిడిపి ప్రచారానికి రావటంతో ఇప్పుడు రెండు వర్గాలు ఏకంగా టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి విజయం కోసం పని చేస్తున్న పని చేస్తాయని టిడిపి శ్రేణులు స్పష్టం చేశాయి. ఇప్పటివరకు ప్యాపిలి మండలంలో తమకు భారీ ఆధిక్యత వస్తుందని ఆశిస్తున్న వైసిపికి కేఈ ప్రభాకర్ ప్రచారం కారణంగా ప్యాపిలి మిగతా 2లో

## గోశాల సమీపంలో
# చిరుతపులి సంచారం


2లో
గోశాల సమీపంలో చిరుత పులి అడుగులు

## రాష్ట్రాన్ని నాశనం చేసింది
# జగన్,బుగ్గనలే..!

- కోట్ల, కేఈ, ప్రభాకర్


3లో
సమావేశంలో మాట్లాడుతున్న కె.ఇ ప్రభాకర్,కోట్ల రాఘవేంద్రరెడ్డి

## శ్రీశైలం డ్యాంను పరిశీలించిన
# కెఆర్ ఎంబి బృందం


3లో
డ్యాంను కెఆర్ఎంబి బృందం పరిశీలిస్తున్న దృశ్యం

This may be published in Newspapers and TV from the day following the last date **for withdrawal of candidature and up to 08-04-2024..**

**Format C-1**
(for candidate to publish in Newspapers, TV)

**Declaration about criminal cases**

(As per the judgment dated 25" September, 2018, of Hon□ble Supreme Court in WP (Civil) No. 536 of2011 (Public Interest Foundation &6)rs. Vs. Union of India &Anr.)

Name and address of candidate: BC JANARDHAN REDY S/O LATE B.C.GURREDDY, H.No. 10-96, Near Old Bus stand, BC Gurreddy colony, 140-BANAGANAPALLE ASSEMBLY CONSTITUENCY, Nandyal District.

Name of political party: Telugu Desam Party

(Independent candidates should write □Independent□ here)

Name of Election A.P. Assembly General Elections -2024

*Name of Constituency: 140-Banaganapalle Assembly Constituency

I, BC JANARDHAN REDDY (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending criminal**

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | 1) JFCM court, Banaganapalle. | C.C No. 168 / 2024 Dated: 22-07-2024 for appearance | Pending | 1). U/s 341 r/w 34 of I.P.C.Restraing the general public place by parking water tanker and causing in conveyance to the passes and the defacto complainant i.e. YD Vigneswarudu. |
| 2 | 2) No charge sheet as it is bindover case. | Cr No. 263/ 2023, of Banaganapalle P.S.Dated: Nil as it is bindover case. | Pending | 2) Sec. 151 of Cr. P.C. Bind over case |
| 3 | 3), JFCM Court, Banaganapalle | C. C No. 10 /2024, Dated:27-04-2024 for appearance | Pending | 3) Sec. 171 and 188 of I.P.C.Trespassed in to the premises of Urdu gar and Sadhikahan building without any permission from the government officials and caused damage by illegal constructions. |
| 4 | 4) No charge sheet as it is bindover case. | Cr.No 133/2023, of Nandyal 3 town P.S. Dated: Nil as it is bindover case. | Pending | 4) Sec. 151 of Cr. P.C. To prevent causing disturbance to the public |
| 5 | 5) JFCM Court, Banaganapalle. | 5)C.C No. 260 /2023, Dated: 30-05-2024 for appearance. | Pending | 5) Sec. 341 r/w 34 of I.P.C. organiged public meeting with general public and causing obstruction to the passers and vehicles in the public road |
| 6 | 6) No charge sheet as it is bindover case and preventive arrest. | 6) Cr.No 298/2021, of Banaganapalle P.S. Dated: Nil as it is bindover case. | Pending | 6) Sec. 151 of Cr. P.C. Preventive arrest when they are going to participate in dharna. |
| 7 | 7) Honourble S.C., S.T. court, Kurnool | 7) S.C. /S.T. No. 75/2021, on file of Honourble S.C., S.T. court, Kurnool | Pending | Pending7) Sec. 447, 427 r/w 34 I.P.C and 3 (g), (r), (u) of SC/ST (POA) Criminal trespass followed by damage to the property against a S.T person and also atrocity made on defacto complainant by upper class people |

CONTINUE IN 3RD PAGE

# ప్రింటింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయండి

**(మొదటి పేజీ తరువాయి)**

'ఈవీఎం కమిషనింగ్ మొదలు కావడం వల్ల మొదట అసెంబ్లీ నియోజకవర్గాలకు ప్రాధాన్యత నిస్తూ బ్యాలెట్ పేపర్లను డిస్పాచ్ చేయడం జరుగుతుందన్నారు. బ్యాలెట్ పేపర్లు ప్రింటింగ్ చేయడానికి ఎంత సమయం పడుతుందని, వాటిని కట్ చేయడానికి, ప్యాకింగ్ చేయడానికి, హ్యాండ్ ఓవర్ చేయడానికి ఎంత సమయం పడుతున్న వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి భార్గవతేజ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిప్యూటీ జనరల్‌మేనేజర్ ఎల్.మోహన్‌కుమార్ పాల్గొన్నారు.

# పింఛన్ కోసం వృద్ధుల అగచాట్లు

**(మొదటి పేజీ తరువాయి)**

వృద్ధులు, పించన్‌దారులు 1వ తేదిన బ్యాంకుల దగ్గర బార్లు తీరారు. గంటల తరబడి నిరీక్షణల నడుమ, త్రాగడానికి నీరు లేక, క్యూలో నిలబడలేక అనేక అవస్థలను ఎదుర్కొన్నారు. మరికొన్ని బ్యాంక్‌లలో పించన్‌దారులు ఒక్కసారి పోటేత్తడంతో బ్యాంకు సర్వర్లు సైతం పనిచేయకపోవడం, పించన్ డబ్బులు ఖాతాలలో పడ్డాయో లేదో తెలుసుకోవడానిక పించన్‌దారులు గంటల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొంది. అటు బ్యాంక్‌లలో సర్వర్లు పనిచేయకపోవడంతో బీస పాయింట్లు(ఖాతాదారుల సేవా కేంద్రాలు) వద్ద కూడా పించన్‌దారులు తరలివెళ్ళారు. మరోవైపు బ్యాంకులకు పించన్‌దారులు పోటెత్తడంతో సాదారణ బ్యాంకు సేవలకు సైతం అంతరాయం ఏర్పడటంతో బ్యాంకు సిబ్బంది సైతం ఇబ్బందులకు గురైయ్యారు. వెల్దుర్తి మండలంలో 8,047 మంది పించన్‌దారులు ఉండగా, బ్యాంక్‌ల ద్వారా 6,277 మంది పించన్‌దారులకు వారి ఖాతాలో పించన్ డబ్బులు జమ అయ్యాయి. సచివాలయాల సిబ్బంది ద్వారా 1770 మందికి ఇంటి దగ్గరకు వెళ్ళి పించన్‌లు అందించారు. ఇదిఇలా ఉంటే అనేక మంది పించన్‌దారులు వారి ఖాతాలను అనేక రోజుల క్రితం వినియోగించకపోవడంతో లాక్ పడ్డాయని, అయితే ఆ లాక్ తీయాలంటే బ్యాంక్ వారు రూ.250లు జమ చేసుకొని మరీ లాక్ తీయడంతో వచ్చే కాస్త పించన్‌లో బ్యాంక్‌లు తీసుకోవడం పించన్‌దారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పించన్‌దారులను ఇన్ని అష్టకష్టాలకు గురిచేసిన చంద్రబాబు, ఆయన అనుకూల నాయకులపై వృద్ధులు, పించన్‌దారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో లేని సమయంలోనే ఇన్ని కష్టాలకు గురిచేస్తే, ఇక అధికారంలోకి వస్తే పించన్‌దారులకు ఇంకెన్ని ఇబ్బందులకు గురిచేస్తాడోనన్న భయాందోళనలో పించన్‌దారులు, వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కోట్ల సూర్యకు చేదోడుగా కేఈ ప్రభాకర్

**(మొదటి పేజీ తరువాయి)**

మండలంలో వైసిపి భంగపడక తప్పదని టిడిపి అభిమానులు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటి వరకు కోట్ల కుటుంబం మాత్రమే ప్రచారం నిర్వహిస్తుండగా మాజీ ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి తన వర్గం నేతలను డోన్ రప్పించి కోట్ల విజయం కోసం పని చేయాలని సూచించారు. ఇప్పుడు కేఈ ప్రభాకర్ రాకతో ఆ వర్గాలన్నీ ఏకమవుతాయని భావిస్తున్నారు. దీనికి తోడు నిన్న మొన్నటి వరకు టిడిపి ఇన్చార్జిగా ఉన్న ధర్మవరం సుబ్బారెడ్డి వర్గం కూడా కలిసి వస్తుందని వారంతా ఆశాభావంతో ఉన్నారు. ఈ మొత్తం వ్యవహారంతో ప్యాపిలి మండలంలో వైసిపి ఆదిత్యతకు భారీ గండిపడటం ఖాయమని విశ్వసిస్తున్నారు. కాగా ప్యాపిలి మండలంలో తమ ఆధిక్యతకు గండి పడుతుందని ఆందోళనలో ఉన్న వైసిపి అధికార బలాన్ని ఉపయోగించుకొని టిడిపి శ్రేణులపై దాడులకు దిగే ప్రమాదం లేకపోలేదని వారు అంటున్నారు. దీన్ని ముందే గ్రహించి పార్టీ శ్రేణులన్నీ అప్రమత్తంగా ఉండాలని టిడిపి నాయకులు ఇప్పటికే తమ వర్గాలకు హెచ్చరికలు జారీ చేశారు. వైసిపి కవ్వింపు చర్యలకు దిగితే రెచ్చిపోవద్దని సూచిస్తున్నారు. ఎన్నికల వరకు సంయమనం పాటించాలని నాయకులు తెలిపారు. వైసిపి రెచ్చగొట్టినోసమయంలో ఏదైనా జరగరానిది జరిగితే టిడిపి నాయకులు, కార్యకర్తలపై పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసులు నమోదు చేయించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఆ తరువాత పోలీస్ స్టేషన్లో బైండోవర్ చేసి పోలింగునకు దూరంగా ఉంచాలని పన్నాగం పండిందని టిడిపి నాయకులు గుర్తించారు. వారి కవింపు చర్యలకు టిడిపి శ్రేణులు సంయమనంతో సమాధానం చెప్పాలని పార్టీ నాయకులు కార్యకర్తలతో పేర్కొంటున్నారు. డోన్ నియోజకవర్గం లో బుగ్గన రాజేంద్రనాథ్ ఓటమి తప్పదని గ్రహించే సాధ్యమైనంత వరకు ప్రచార కార్యక్రమాన్ని తక్కువగా చేస్తున్నారని టిడిపి నాయకులు అంచనా వేస్తున్నారు. ఆయన కుమారుడు ఒక్కడే ఎక్కువగా ప్రచారం లో కనిపిస్తున్నారని భావిస్తున్నారు. మంత్రి బుగ్గన మాత్రం అప్పుడప్పుడు ప్రచారం చేసిన తరువాత అంతర్గత చర్చలకే పరిమితం అవుతున్నారని టిడిపి నాయకులు వెల్లడిస్తున్నారు. సంక్షేమ పథకాల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వైసీపీకి బలంగా ఉందని అంచనా వేసిన మంత్రి తాజాగా జై కోట్ల వర్గాలు ఏకం కావడం ధర్మవరం సుబ్బారెడ్డి వర్గం కూడా టిడిపితో కలిసి నడవడానికి ముందుకు రావడంతో వ్యవహారం అడ్డం తిరిగినట్లు వైసిపి వర్గాలు భావిస్తున్నాయని టిడిపి నాయకులకు సమాచారం అందింది. ప్యాపిలిలో విస్తృత ప్రచారంతో కేఈ ప్రభాకర్ పరిస్థితి మొత్తం చక్కదిద్దుతారని టిడిపి శ్రేణులు ఆశాభావంతో ఉన్నాయి. ప్యాపిలి తర్వాత ఆయన డోన్, బేతంచెర్ల మండలాలలో కూడా పర్యటించి కోట్ల సూర్య విజయం కోసం తన వంతు ప్రయత్నాలు చేస్తారని టిడిపి నాయకులు వెల్లడిస్తు న్నారు. పోలింగ్ సమయం దగ్గర పడుతుండటంతో మరింత అప్రమత్తంగా ప్రచారం కార్య క్రమాన్ని నిర్వహించి పార్టీ అభ్యర్థి సూర్య ప్రకాశ్ రెడ్డి విజయం సాధించేందుకు నడుం బిగిస్తామని కార్యకర్తలు స్పష్టం చేస్తున్నారు. డోంట్ గడ్డపై పచ్చ జెండా ఎగరటం ఖాయమని వారు ధీమాతో ఉన్నారు.

# గోశాల సమీపంలో చిరుత పులి సంచారం

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది క్షేత్ర పరిధిలోని గోశాల వద్ద చిరుత పులి సంచరిస్తుండడంతో కాపలాదారులు, భక్తులు భయభ్రాంతులకు గురయ్యారు. గురువారం తెల్లవారు జామున గోశాల సమీపంలో చిరుత పులి సంచరించడం చర్చనీయాంశంగా మారింది. ఆలయ సిబ్బంది ఫారెస్టు అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఫారెస్టు అధికారులు చిరుతపులి సంచరించిన ప్రదేశాన్ని పరిశీలించి కాలి గుర్తులను సేకరించారు. తగు చర్యలు తీసుకోవాలని దేవాలయ అధికారులు ఫారెస్టు అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఇటీవల కాలంలో ఎలుగుబంటి సంచరించి భక్తులను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయగా తాజాగా చిరుత పులి సంచారం ప్రజలను ఆందోళన కలిగిస్తోంది. అడవిలో వన్యమృగాలకు త్రాగునీరు లేకపోవడంతో అవి త్రాగునీటి కోసమై జనసంచారంలోకి వస్తున్నాయని అటవీ శాఖారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

| | | | | |
|---|---|---|---|---|
| 8 | 8) Honourble S.C., S.T. court, Kurnool. | 8) S.C. /S.T. No. 175/2021, on file of Honourble S.C., S.T. court, Kurnool | Pending | Pending 8) Sec. 324, 307, 147, 148, 341, r/w 149 of I.P.C. Sec. 3 (1) (r) 3(1) (s), SC/ST. (POA).Abusing in the name of caste and attempt to commit murder and wrongful restraint by way of rioting and causing injury.t |
| 9 | 9) No Charge Sheet as it is bindover case. | 9) No Charge Sheet as it is bindover case. | Pending | 9) Sec. 151 of Cr. P.Cpreventive arrest for causing gathering of public |

**(B) Details about cases of conviction for criminal offences:**

| S1. no. | Name of Court &date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | NO | Not Applicable | Not Applicable |
| 2 | NO | Not Applicable | Not Applicable |
| 3 | NO | Not Applicable | Not Applicable |
| 4 | NO | Not Applicable | Not Applicable |
| 5 | NO | Not Applicable | Not Applicable |
| 6 | NO | Not Applicable | Not Applicable |
| 7 | NO | Not Applicable | Not Applicable |
| 8 | NO | Not Applicable | Not Applicable |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, **mention the election concerned in place of name of constituency.**

**sd/ BC.JANARDHAN REDDY**
**Contesting Candidate TDP**
**140-Banaganapalle Assembly Constituency**

# రాష్ట్రాన్ని నాశనం చేసింది జగన్, బుగ్గనలే..!

**డోన్, మజర్ న్యూస్ :** రాష్ట్రం దేశంలో అధమస్థితికి చేరుకునేలా రాష్ట్రాన్ని నాశనం చేసిన దాంట్లో మొదటి వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్,ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిలేనని మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నేత కెయి ప్రభాకర్ మండిపడ్డారు. ఆయన డోన్ పట్టణంలోనితెలుగుదేశంపార్టీ కార్యాలయంలోగురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అప్పులు తీసుకువచ్చి నా అభివృద్ధి చేయకపోగా వెనుకబడిన ప్రాంతంగా తీర్చిదిద్దారని విమర్శించారు. అబద్దాలతో రాష్ట్ర ప్రజలను ఇంకా నమ్మించాలని చూడటం క్షమించరాని విషయమని ఆయన పేర్కొన్నారు. దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటిగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి అంటే ఏంటో తెలియని ప్రాంతంగా జగన్ మార్చారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం బాగుపడాలంటే మళ్లీ చంద్రబాబునాయుడుముఖ్యమంత్రికావాలని ఆయన ఆకాక్షించారు. ఐటి రంగంతో పలు పరిశ్రమలను తీసుకువచ్చి ఆయన దేశాన్ని రాష్ట్రంవైపు చూసేలా చేశారన్నారు. డోన్ నియోజకవర్గం అభివృద్ధి పై పల్లెపల్లెకు వెళ్లి ఎవరేం చేశారో తేల్చుకోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాజీ మంత్రి కెయి ప్రభాకర్ సవాల్ విసిరారు. బుగ్గన చేసిన అభివృద్ధి గురించి చెప్పుకుంటే తమకు అభ్యంతరం లేదని తాము అభివృద్ధి చేయలేదంటే అంగీకరించే ప్రశ్నే లేదని తెలిపారు. డోన్ నియోజకవర్గ అభివృద్ధిపై తాను గతంలో ఒక పుస్తకమే వేశానని ఆయన గుర్తు చేశారు. నియోజకవర్గం అభివృద్ధి చెందింది అంటే అది కోట్ల, కెయి కుటుంబాల హయాంలోనే జరిగిందని ఆయన స్పష్టం చేశారు. తాము అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా అనునిత్యం ప్రజల కోసం ఆలోచించామని స్పష్టం చేశారు. డోన్ ప్రజలు ఇప్పటికీ తమపై నమ్మకం కోల్పోలేదని ఆయన పేర్కొన్నారు. డోన్‌లో ఏ సమస్య వచ్చినా తమ వద్దకు వచ్చి అధికారులకు ఫోన్ చేసి సమస్య పరిష్కరించాలని కోరుతున్నవారున్నారని వెల్లడిరచారు. డోన్ నియోజకవర్గం మొత్తం తాగునీటి కోసం ఎన్నో అవస్థలు పడుతుంటే తాము అనేక పథకాల ద్వారావారి గొంతును తడిపామని గుర్తు చేశారు. బుగ్గన స్వగ్రామం బేతంచెర్లలో ఎపుడ్కైనా నీరు రాకపోతే తాము అధికారులకు చెప్పి ట్యాంకర్లను పంపి ప్రజల నీటి అవసరాలను తీర్చే ప్రయత్నం చేస్తే వాటిని అడ్డుకున్న చరిత్ర బుగ్గనది కాదా అని ప్రశ్నించారు. డోన్ నియోజకవర్గంలో ఇంకా అనేక గ్రామాలు వేసవిలో తాగునీటి కోసం ఇక్కట్లు పడుతున్నారని వారి గురించి ఆలోచించాలని మంత్రికి సూచించారు. మాట్లాడితే వాళ్లకు డోన్‌లో ఇళ్లు లేదు అంటూ వెటకారంగా మాట్లాడుతున్న ఆయన సొంత ఇళ్లు ఉండి ప్రజలకు ఏం చేశారో చెప్పాలని డిమాండు చేశారు. డోన్ నియోజవకర్గంలో మళ్లీ ఫ్యాక్షన్ రాజకీయాలు చేయాలని కోట్ల చూస్తున్నారని మంత్రి పేర్కొంటున్న విషయంపై ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎలాంటి గొడవలు ఉండవద్దనే కోట్ల, కెయి వర్గాలు ఏకమయ్యాయని ఆయన అన్నారు. ప్యాపిలి మండలంలో తమ పార్టీకి చెందిన వారి మధ్య చిన్న గొడవ జరిగిందని దానికి ఫ్యాక్షన్‌కు ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు. ఫ్యాక్షన్ చేయాలంటే తమ వర్గాల వారు బుగ్గన ఇంటిపైకి దాడికి వెళ్తే దాన్ని ఫ్యాక్షన్ అంటారని అన్నదమ్ములు గొడవపడితే ఫ్యాక్షన్ అనరని కెయి ప్రభాకర్ స్పష్టం చేశారు. గత అయిదేళ్ల కాలంలో నియోజకవర్గంలో పోలీసుల సహాయంతో ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేసిన ఘనత మంత్రిదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు వ్యతిరేకంగా మాట్లాడితే వారిని పోలీసులతో వేధింపులకు గురిచేసిన ఆయన పెద్ద ఫ్యాక్షనిస్టు అని అభివర్ణించారు. తెలుగుదేశం పార్టీలో ఎలాంటి విబేధాలు లేవని అందరం కలిసి డోన్ ఎమ్మెల్యేగా కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించు కుంటామని ధీమా వ్యక్తం చేశారు. డోన్‌లో కోట్ల విజయం సాధిస్తారని, రాష్ట్రంలో చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని మాజీ మంత్రి స్పష్టం చేశారు.టిడిపి నేత కోట్ల రాఘవేంద్రా రెడ్డి, నంద్యాల జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఆలేబాద్ పరమేష్, మల్లికార్జున, కొచ్చెరువు మల్లికార్జున, గనమద్దయ్య,అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# శ్రీశైలం డ్యాంను పరిశీలించిన కెఆర్ ఎంబి బృందం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:**

శ్రీశైలం డ్యాంను కెఆర్ఎంబి బృందం,వరల్డ్ బ్యాంకు ప్రతినిధులు బుధవారం పరిశీలించారు.ప్రాజెక్టుకు అవసరమయ్యే నిధుల ప్రణాళిక తదితర విషయాలపై వారు జల వనరుల శాఖ అధికారులతో చర్చించారు.ప్లంజ్ పూల్ మరమ్మత్తులు, గ్యాలరీ,అప్రోచ్ రోడ్డు నిర్మాణం కోసం భారీ మొత్తంలో నిధులు మంజూరు చేయనున్న నేపథ్యంలో బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది.

# హజ్ యాత్రకు వెళ్లే ప్రతి ముస్లింకు రూ.లక్ష ఇస్తాం

- మైనార్టీల సంక్షేమానికి టీడీపీ కట్టుబడి ఉంది.. - బీవీకి మద్దతు తెలిపిన మైనార్టీ మహిళలు



మైనార్టీ మహిళలతో మాట్లాడుతున్న బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ముస్లింలకు ఆదరించి వారి అభివృద్ధికి టీడీపీ కృషి చేసిందని, మళ్ళీ టీడీపీ అధికారంలోకి రాగానే హజ్ యాత్రకు వెళ్లే ప్రతి ముస్లిం సోదరులకు రూ.1 లక్ష ఆర్థిక సాయం అందిస్తున్నట్లు చంద్రబాబు నాయుడు ప్రకటించడం జరిగిందని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ. జయనాగేశ్వర రెడ్డి తెలి పారు. గురువారం ఆయన నివాసంలో ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన ముస్లిం మైనారిటీ మహిళలు బీవీకి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ అభ్యర్థి బీవీ మాట్లాడుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ నాయకులు ఓటమి భయంతో టీడీపీ–బీజేపీ పొత్తుపై అసత్య ప్రచారాలు చేస్తు న్నారని విమర్శించారు. ఇలాంటి ప్రచారాలు నమ్మవద్దని తెలిపారు. టీడీపీ ముస్లింలకు అండగా నిలుస్తుందని, వారి సంక్షేమంలో రాజీ పడేది లేదన్నారు.చంద్రబాబుహయాంలో హజ్‌హౌస్‌లను నిర్మాణం చేపట్టారని గుర్తు చేశారు. ఇమామ్, మౌజన్‌లకు గౌరవ వేతనం, మసీదుల అభివృద్ధికి కృషి చేశారన్నారు. నా తండ్రి బీవీ. మోహన్ రెడ్డి ప్రత్యేకంగా మైనార్టీ కాలనీ ఏర్పాటు చేసి దాదాపు 3 వేల నివాస పట్టాలను అందించారని గుర్తు చేశారు. టీడీపీ హయాంలో మైనార్టీలకు అమలు చేసిన సంక్షేమ పథకాలు తిరిగి ప్రారంభిస్తామ ని తెలిపారు. అనంతరం మద్దతు తెలిపిన మైనార్టీలు మాట్లాడుతూ బీవీ గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఆయనతోనే ఎమ్మిగనూరు పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఇరిగెల ఆధ్వర్యంలో జనసేనలో చేరిక..



జనసేనలో చేరిన అదృశ్యం

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ తాలూకా జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి ఆధ్వర్యంలో 20 కుటుంబాల వారు వైసీపీని వీడి జనసేనలో చేరారు. ఉయ్యాలవాడ మండలం అల్లూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు నాగరాజు, పవన్ కళ్యాణ్, సుంకయ్య,సురేష్ మోహన్, ఓబన్న, ఉదయ్ కుమార్ లతోపాటు 20 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, ఇరిగెలసుధాకర్‌రెడ్డి, డాలు రత్నమయ్య,అంజి పాల్గొన్నారు.

# బైరెడ్డి శబరి ఎన్నికల ప్రచారం

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :**



ఉయ్యాలవాడ మండలంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి అభ్యర్థి బైరెడ్డి శబరి గురువారం ఉయ్యాలవాడ మండలంలో రోడ్డు షో నిర్వహించారు. ఆళ్లగడ్డ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిల ప్రియతో కలిసి ఆమె రోడ్డు షో లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైరెడ్డి శబరి మాట్లాడుతూ వైకాపా పాలనలో రాష్ట్ర అభివృద్ధి వందేళ్ళ వెనక్కి పోయిందన్నారు. ప్రతి కుటుంబానికి ఉజ్వల భవిష్యత్తు రాష్ట్రం అభివృద్ధి పథంలో వెళ్లాలం టే తెదేపాకు పట్టం కట్టాలన్నారు. మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలన్నారు. ఆళ్లగడ్డ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఉమ్మడి మేనిఫెస్టో తో వైసిపి గుండెల్లో రైళ్లు పడగెడుతు న్నాయన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి తెదేపా తోనే సాధ్యమన్నారు. మా ఇరువురి ని ఆశీర్వదించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో తాలూకా జనసేన నాయకులు ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి , ఇరిగెల సుధాకర్ రెడ్డి, ఉయ్యాలవాడ మండల టిడిపి నాయకులు కుడాల నారాయణరెడ్డి, శేఖర్ రెడ్డి, తుడుములదిన్నె మోహన్ రెడ్డి, అనంత రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ANNEXURE – 27
(chapter 3, Para 3.5)
Formats C-1

This may be published in Newspapers and News Channels from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of Poll

**Format C-1**
**(For candidate to publish in Newspapers, News Channels)**

**Declaration about criminal cases**

**(As per the Judgement dated 25th September 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)**

Name and address of candidate : **P.G. RAMPULLAIAH YADAV (Lucky 2)**

Name of political party : **INDIAN NATIONAL CONGRESS**

Name of Election : **General Election 2024**
**(HOP- APLA)**

Name of Constituency : **KURNOOL PARLIAMENT**

I **P.G.Rampullaiah Yadav** (Name of Candidate), a candidate for the above mentioned election, declare for public information the following details below are about my criminal antecedents:

(A) Pending Criminal Cases

| S. No. | Name of Court | Case No. and Dated | Sections(s) of Acts concerned and brief description of offences (s) |
|---|---|---|---|
| 1 | Case not numbered in Court | FIR/Cr.No.5O3 12021 of Kurnool III Town P.S., Kurnool | Allegation Voluntary causing hurt, wrongful confinement. |
| 2 | Case not numbered in Court | FIR/Cr. No.22L/2OL4 of Kurnool III Town PS, Knl | Allegation of criminal trespass, criminal intimidation |

In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

P.G. RAMPUALLAIAH YADAV
Contesting Candidate Indian National Congress
18- Kurnool Parliament Constituency

# బీవీని ఆశీర్వదించండి..

**మాచాని సోమనాథ్**


ప్రచారం చేస్తున్న మాచాని సోమనాథ్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మిగనూరు టీడీపీ అభ్యర్థి డాక్టర్ బీవీ. జయనాగేశ్వర రెడ్డిని సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మాచాని సోమనాథ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పట్టణంలోని మూతిపేటలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు సైకిల్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలతో పాటు మేనిఫెస్టోలో విడుదల చేసిన ప్రతి ఒక్కటిని అమలు చేసి తీరుతారని తెలిపారు. అన్ని వర్గాలతో పాటు చేనేత రంగాన్నికూడా మేనిఫెస్టోలో పెద్దపీట వేశారని తెలిపారు. చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని, మళ్లీ ఆయననే రపి ద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చేనేత మల్లి, మిన్నప్ప, కామర్తి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్కంపల్లె ఎత్తి పోతల పథకాన్ని నీరుగార్చిన అసమర్ధుడు కాటసాని



**బనగానపల్లె,మేజర్ న్యూస్:** బనగానపల్లె నియోజకవర్గంలోని సంజామల మండలం అక్కంపల్లె గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యక్రమంలోబీసీప్రసంగిస్తూ.. అక్కంపల్లె గ్రామంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి అనేది లేదు, ఎన్నికల ముందు మద్య నిషేధం చేస్తా అని చెప్పి ఎన్నికలు అయ్యా క మద్యాన్ని కూడా వైసీపీ ప్రభుత్వం తాకట్టు పెట్టింది అని, ప్రతినెలా జాబ్ క్యాలెండరు వదులుతా అని నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం గెలవగానే పింఛన్‌కు అర్హులైన అందరికి మొదటి నెల 7000 తెలుగుదేశం ప్రభుత్వం అందజేస్తుందని, రెండవ నెల నుంచి 4000 వేల రూపాయలు ఇంటి వద్దె అందజేస్తుంది అని అన్నారు. అక్కంపల్లె ఎత్తి పథకాల పథకాన్ని నీరుగార్చి రైతులకు కాటసాని రామిరెడ్డి తీవ్ర అన్యాయం చేసాడని, అక్కంపల్లె కాదు బనగానపల్లె నియోజకవర్గంలోని దద్దినాల, సంగపట్నం ఎత్తి పోతల పథకాన్ని కాటసాని నిర్వీర్యం చేసాడు అని మండిపడ్డారు. కమిషన్ల కోసం నీటి పైపులు వేసాడు కానీ నీటిని మాత్రం వదలలేదు కమిషన్ల కాటసాని అని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నీటి సమస్య తీవ్రంగా ఉంది పరిష్కరిస్తాము అని తెలిపారు. అంతేకాకుండా బీసీ కాలనీలోని సీసీ రోడ్స్ పూర్తి చేస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకు లు కార్యకర్తలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

## కరెంట్ ఆఫీస్ లో షార్ట్ సర్క్యూట్ ..భారీగా ఆస్తి నష్టం

**రూ.16 లక్షల రూపాయల విలువ చేసే సామాన్లు అగ్నికి ఆహుతి**

**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :** నగరంలోని బళ్లారి చౌరస్తా వద్ద ఉన్న విద్యుత్ శాఖ మెయిన్ కార్యాలయం ప్రాంతంలోని ఓ బ్లాకులో షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీగా ఆస్తి నష్టం జరిగింది. వివరాల్లోకెళ్తే బుధవారం తెల్లవారుజామున బళ్లారి చౌరస్తా వద్ద ఉన్న కరెంటు కార్యాలయంలో భారీ అగ్నిపర్వతం చోటు చేసుకుంది ఆఫీసు సిబ్బంది ఇచ్చిన సమాచారం మేరకు ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేశాయి. విషయం తెలుసుకున్న అధికారులు ఉదయం స్థానిక నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు వారు ఇచ్చిన ఫిర్యాదులో దాదాపు రూ.16 లక్షల రూపాయల విలువగల ఎలక్ట్రికల్ పరికరాలు అగ్నికి ఆహుతి అయ్యాయని పేర్కొన్నారు. పూర్తి విచారణ చేయాలని నాలుగో పట్టణ పోలీసులకు తెలియజేశారు. వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మోహన్ కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు.

## బాబును కిడ్నాప్ చేసిన మహిళ అరెస్టు ..రిమాండ్



**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న గైనిక్ వార్డులో ఓ బాబును కిడ్నాప్ చేసి ఎత్తుకెళ్తున్న మహిళను అరెస్ట్ చేసి డిమాండ్ కు తరలించినట్టు మూడో పట్టణ సీఐ తెలిపారు. పోలీసులు తెలిపినవివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని గైనిక్ వార్డులో బస్తిపడకు చెందిన ఎం జ్యోతి పుల్లయ్య అనే దంపతులకు గత నెల 29వ తారీఖున బాబును బాబు పుట్టాడు. హొాల గుంద మండలానికి చెందిన ఎండి హళ్లి గ్రామంలో నివాసం ఉంటున్న ప్రమీల అనే మహిళ ఆసుపత్రిలోనే ఉంటూ బాబు ను ఆడిపించుకుంటున్నట్లు యాక్షన్ చేస్తూ ఉండేది. మంగళవారం రోజు బాబును బయట తిప్పుతానని చెప్పి ఎత్తుకొని బయటికి వచ్చి ఆటో ఎక్కి ఆటో డ్రైవర్‌కు బస్టాండ్‌కు వెళ్ళమని చెప్పడంతో అక్కడే ఉన్న సిబ్బందికి అనుమానం వచ్చింది. ఈ మహిళ బాబును కిడ్నాప్ చేస్తుందని గ్రహించిన ఆసుపత్రి సెక్యూరిటీ సిబ్బంది బాబు తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. బాబు తల్లిదండ్రులు సెక్యూరిటీ సిబ్బంది కలిసి స్థానిక మూడో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేసి నిజంగానే బాబును కిడ్నాప్ చేసేందుకే ప్రమీల వచ్చిందని గుర్తించి బుధవారం ఆమెను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు సిఐ మురళీధర్ రెడ్డి తెలిపారు.

# కరెంట్ బిల్లులతో ప్రజల నడ్డి విరిచిన వైసీపీ ప్రభుత్వం

**ఆంధ్రప్రదేశ్ యువతను నట్టేట ముంచుతున్న సైకో ప్రభుత్వం**



**బనగానపల్లె , మేజర్ న్యూస్:** కరెంట్ బిల్లులు దారుణముగా పెంచి ప్రజలను దోచుకుంది. వైసీపీ ప్రభుత్వం అనిబీసీ ఇందిరారెడ్డి మండి పడ్డారు. నియోజకవర్గంలోని టంగుటూరు,అప్పలపురం, కైప గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో బీసీ ఇందిరా రెడ్డి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరా రెడ్డికి టీడీపీ, జనసేన నాయకులు ఘనస్వాగతం పలికారు అనంతరం బీసీ ఇందిరా రెడ్డి ప్రసంగిస్తూ.. కరెంటు బిల్లులు ఇప్పటికి 9 సార్లు పెంచి ప్రజల సొమ్ము దోచుకుంటున్న అసమర్ధ ప్రభుత్వం, గడిచిన ఐదు ఏళ్లలో కరెంటు బిల్లులు మూడు రెట్లు పైగా పెరిగినాయని ఆరోపించారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక నిరుద్యోగుల పరిస్థితి దారుణంగా మారిందని, ఉద్యోగాలు లేక యువత దిక్కుతోచని స్థితిలో ఉన్నారు, ఉద్యోగాలు కల్పించడంలో వైకాపా ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. పాదయాత్రలో ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండరు వదులుతా అని పలికి,, తీరా ముఖ్యమంత్రి అయ్యాక యువతను నట్టేట ముంచిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌కి పరిశ్రమలు రావాలి అంటేనే భయపడుతున్నాయి ఈ సైకో జగన్ వల్ల, నవ్యాంధ్రప్రదేశ్‌ని చంద్రబాబు పరిశ్రమల ఆంధ్రప్రదేశ్‌గా ధృఢ సంకల్పంతో తీర్చిదిద్దితే , రాష్ట్రాన్ని నాలుగున్నరేళ్లలోనే నిరుద్యోగ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దిన ఘనత జగన్ రెడ్డి కే దక్కుతుందని బీసీ ఎద్దేవా చేశారు. యువత ఉద్యోగాలు లేక అవస్థలు పడుతున్నారు. వారికి ఈ ప్రభుత్వం ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే యువగళం పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని 20 లక్షల నిరుద్యోగులకు ఉపాధి, మరియు ప్రతి నిరుద్యోగికి 'యువగళం నిధి' కింద నెలకు రూ. 3000 రూపాయలను ఇస్తుందని బీసీ పేర్కొన్నారు. అలాగే చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి ప్రజలకు వివరించారు.

## కోట కందుకూరులో కాంగ్రెస్ ప్రచారం..

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** మండలంలోని కోటకందుకూరు గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి బరగొడ్ల హుస్సేన్ భాష ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ మేనిఫెస్టో కరపత్రాలను ఓటర్లను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే 9 గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తుందని ఆయన ఓటర్లకు వివరించారు. కక్ష రాజకీయాలకు స్వస్తి చెప్పి స్వేచ్ఛ రాజకీయాలను రూపుదిద్దుతామన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంధం మల్లేశ్వర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెస్లీ, సిరివెళ్ల మండల అధ్యక్షులు లక్ష్మీ నరసింహుడు, శ్రీనివాసులు, సలీం, మాలి భాష, సత్తార్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న దృశ్యం

Format C-1

## Declaration about Criminal Cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of the candidate: **Dara Shekhar**
D/No.1-140, Allur Village, Uyyalawada Mandal, Nandyala District, Andhra Pradesh-518134.

Name of Political Party: **Jaibhim Rao Bharat Party**
(Independent Candidates should write "Independent "here)

Name of Election: **General Elections to Assembly 2024**

Name of Constituency: **Allagadda Assembly Constituency**

I Dara Shekhar (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| SI. NO. | Name of Court | Case No & dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Junior Civil Judge Court Koilakunta. | C.C.150/2023, 23/02/2023. | pending | Sec 324, 506 IPC, Voluntarily causing hurt by dangerous weapons. |

**(B) Details about cases of convention for criminal offences**

| SI. NO. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punished imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1. | NIL | NIL | NIL |

Sd/- Dara Sekhar
Contesting Jaibhim Rao Bharat Party
134 Allagadda Assembly Constituency

FORMAT C-1

## Declaration about Criminal Cases

As per judgment dated 25 September 2018 of Hon'ble Supreme Court of India WP(civil).No.536 of 2011 (Public interest Foundation & Ors. Vs.Union of India and Anr.

Name of the Address of Candidate: **BARAGODLA HUSSAIN BASHA** S/o.B.Hussain Peera, H.No.4-3/H, SC Colony, Kotakandukuru Village, Allagadda Mandal, Nandyal District Andhra Pradesh, Pin code: 518543.

Political Party : **INDIAN NATIONAL CONGRESS**

Name of the Election : **GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY, ANDHRA PRADESH**

Name of the Constituency : **134 ALLAGADDA ASSEMBLY CONSTITUENCY**

I, Baragodia Hussain Basha a candidate for the above mentioned election declare for Public information the following details about my criminal and antecedent.

| SI. NO. | Case NO. And dated | Status of the Case (s) | Section of the concerned and brief description of offence(s). |
|---|---|---|---|
| 1. | SHO of Allagadda Rural P.S. Date of occurrence 01-11-2014 no.158/2014. FIR | Judicial First Class Magistrate Court Allagadda Case transferred Vth Addi District and Sessions Judge Court Tirupati. Summons pending. | u/s 379 IPC and Sec 29(1) (2) (b) of AP Forest Act 1967 and Rule 3 of A.P.Forest Product and Transits Rule 1970 sec 3 of PDPP Act 1984. |
| 2. | 3) SHO of Rudravaram P.S. Date of occurrence 26-01-2022 FIR in No.17/2022 SC.No.133/2023. | Trial Pending in Asst Sessions Judge Court Allagadda. | u/s 147, 148, 324, 307, r/w 149 IPC. |
| 3. | SHO of Nandyal Taluka P.S. Date of occurrence 12-09-2015 FIR No.233/2015 in C.C.No.992/2015. | Case transfer to Red Sandal Vth Addl District and Sessions Judge Court Tirupati. Trial pending. | u/s 379 IPC Rule 3 of A.P.Red Sandal possession Rule 1989 and Rule 3 of A.P.Sandal wood and Red Sandal Transist rule 1976 and 20(1) © II, III of A.P.Forest Act 1967 and A.P.Forest Act Rule 29 II (B)-1967 |

Sd/- BARAGODLA HUSSAIN BASHA
134, ALLAGADDA CONSTITUENCY

**Format C-1**
(for candidate to publish in Newspapers, TV)

## Declaration about criminal cases

( As per the Judgment dated 25th September 2018, of the Hon'ble Supreme Court in WP (CIVIL) 536 OF 2011( Public Interest Foundation & ors.V..Union of India & Anr.)

Name and address of Candidate : **Dr. Byreddy Shabari, W/o P.Siva Charan Reddy**, resident of D.No. 1-54-2, Patha Muchumarrri village, Pagidyal Mandal, NandyalDistrict, Andhra Pradesh State, Pin code: 518411

Name of Political party : **TELUGU DESAM**
(independent candidates should write " Independent" here)

Name of Election : **House of the people**

*name of Constituency : **17, Nandyal Parliament Constituency**

I, **Dr.Byreddy Shabari** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information, the following details about my criminal antecedents

**(A) Pending criminal cases**

| Sl.No. | | Case No. dated | Status of Case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Special Court for SC/ST Cases Cum 6th Additional District Court, Kurnool | Crime No. 40/2021 | Pending for appear-ance | 147, 323, 506, r/w 49 IPC, 3(1) (r), 3(1) (s), 3(2) (va) SC ST POA ACT |
| 2 | Kothapalli Police Station, Kothapalli Mandal | Crime No. 251/2020 | Bound over case | Bound over Under Section 151 Cr.P.C for period six months |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl.No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punish-ment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| 1 | NIL | NIL | NIL |

Sd/ **BYREDDY SHABARI**
Contesting Candidate
17-Nandyal Parliamentary Constituency

# దొర్నిపాడు మండలంలో ఎమ్మెల్యే గంగుల నాని రోడ్ షో..

**పాల్గొన్న భూమా కిషోర్ రెడ్డి...**

**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని శాసనసభ్యులు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల నాని ఓటర్లను కోరారు. గురువారం దొర్నిపాడు మండలంలో తాలుకా వైసిపి నాయకులు భూమా కిషోర్ రెడ్డితో కలిసి రోడ్డుషోలో పాల్గొన్నారు. భాగ్యనగరం, రామచంద్రపురం,కొండాపురం,అర్జునపురం, అమ్మిరెడ్డి నగరం, క్రిష్టిపాడు,గోవిందిన్నె, గుండుపాపలగ్రామాలలోవారు ఇరువురు కలిసి రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల నాని మాట్లాడుతూ మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు కి రెండు ఓటు వేసి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. నియోజకవర్గంలో అనేకఅభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని గ్రామాలలో సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్స్ ద్వారా ప్రజలకు పాలనను చేరువచేసింది ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఫ్యాన్ ప్రభంజనానికి సైకిల్ బంగాళాఖాతంలో కలిసిపోతుందన్నారు. తాలుకా వైసీపీ నాయకులు భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి పెద్ద ఎత్తున సంక్షేమం, గ్రామాల రూపురేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కే దక్కుతుందని తాలుకాలో పెద్ద ఎత్తున సంక్షేమం, అభివృద్ధి జరిగిందన్నారు. మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకే ఓటు వేసి మన శాసనసభ్యులు గంగుల నానిని, ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పివి శివరామిరెడ్డి, సర్పంచ్ మాధవి లత, ఆయా మండలాల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రోడ్డు షో లో పాల్గొన్న దృశ్యం

సూర్య



# ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో ఓటర్లు పెద్ద ఎత్తున పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం నుంచి గాంధీచౌక్ వరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కుపై ఓటర్లకు నిర్వహించిన అవగాహన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించామని ఓటర్లందరూ ఈనెల 13వ తేదీన పెద్ద ఎత్తున పాల్గొని తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. 2019 ఎన్నికల్లో నంద్యాల పట్టణంలో 70శాతం మాత్రమే పోలింగ్ జరిగిందని, ఈవిడత ఎన్నికల్లో 85 నుంచి 90శాతం పపోలింగ్ కావాలని సూచించారు. మద్యం, నగదు, ఇతర ప్రలోభాలకు ఓటర్లు గురికాకుండా తమ ఓటు హక్కును జాగ్రత్తగా వినియోగించుకోవాలన్నారు. 18-19 మధ్య వయస్సున్న ఓటర్లుగా నమోదు చేసుకున్న వారందరూ పోలింగ్‌లో పెద్ద ఎత్తున పాల్గొనాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులతో ఓటరు స్లిప్పులు ఇంటింటికి పంపిస్తామని ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకొనేందుకు ప్రతి ఓటరు ముందుకు రావాలని జేసీ సూచించారు ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి,




ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి

తహశీల్దార్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీలో చేరిన
# ఆటో, రిక్షా యూనియన్ నాయకులు

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** నగరలలోని 43వవార్డుకు చెందిన శేఖర్, కళ్యాణ్, దావీద్, శేఖర్, నాగేశ్వరుడు, సత్యనారాయణశెట్టి(ఆటో, రిక్షా యూనియన్ నాయకులు) గురువారం వైసీపీలో చేరారు. వైసీపీ నాయకులు మల్లికార్జున, ప్రసాద్, వేణుల ఆధ్వర్యంలో కర్నూలు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్ సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఇంతియాజ్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు



టీడీపీలో చేరుతున్న దృశ్యం

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కర్నూలు మున్సిపాలిటీ పరిధిలోని 39వవార్డు స్టాంటన్‌పురంకు చెందిన నాగన్న, అనిల్, ప్రసాద్, సలీం, ఇంతియాజ్‌ఖాన్, అజయ్, మాలిక్, శివరాజులు టీడీపీలో చేరారు. కోడుమూరు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు డి.విష్ణువర్ధన్‌రెడ్డి, కర్నూలు ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజు ఆధ్వర్యంలో వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం కోడుమూరు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి బొగ్గుల దస్తగిరికి మద్ధతుగా నిలిచి ఆయనను గెలిపించాలని కోరారు.

# వైకాపా నాయకులు టీడీపీలో చేరిక



పార్టీలో చేరిన కార్యకర్తలతో చంద్రశేఖర్ రెడ్డి

**బనగానపల్లెరూరల్,న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాటసాని చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ జనార్ధన్ రెడ్డికి మద్దతుగా భీమునిపాడు , కల్వటాల, కొత్తపేట గ్రామాలకు చెందిన వైకాపా నాయకులు టీడీపీలో చేరారు. వీరితోపాటు వంగల బాలనాగన్న , స్వామిదాసును, శివుడు, ఆదినారాయణ, వెంకటరమణ, రాజేంద్ర, సురేంద్ర, హరిక్రిష్ణ, తదితర 20 కుటుంబాలు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరాయి. వారికి కాటసాని చంద్రశేఖర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరికీ పార్టీలో సముచితస్థానం లభిస్తుందని అందరూ కష్టపడి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడిని , ఎమ్మెల్యేగా బీసీ జనార్థన్ రెడ్డిని గెలిపించుకోవాలని తెలిపారు.

# బోయ బొంతిరాళ్లలో ఎంపిపి ప్రచారం



**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని బోయబొంతిరాళ్ల గ్రామంలో ఎంపిపి కంగాటి వెంకట రామిరెడ్డి ప్రచారం నర్వహించారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ,పత్తికొండ ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవమ్మను,కర్నూలు ఎంపి అభ్యర్థిగా బి.వై రామయ్యను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణగిరి జడ్పిటీసీ సభ్యురాలు కె.యి సుభాషిణి. మండల కన్వీనర్ ఆర్.బి వెంకట రాముడు,నాయకులు నవినేపాటి రాజు, హనుమంతరెడ్డి, క్రిష్ణారెడ్డి,లింగన్న ,రామాంజనేయులు,ఇంకా పలువురు పాల్గొన్నారు.

# అక్రమ కలప తరలిస్తే కఠిన చర్యలు



అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్న కలప

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :** మండలంలోని పెద్దదేవలాపురం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన పర్మిట్‌లేని కలపను గురువారం ఫారెస్టు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఉన్నతాధికారులు సమాచారం మేరకు బండిఆత్మకూరు ఫారెస్టు రేంజర్ అధికారి నాసిర్జా ఆధ్వర్యంలో మొబైల్ పార్టి డిప్యూటీ రేంజర్ నాగేంద్ర నాయక్ గురువారం తనిఖీ చేసి కలపను స్వాధీనం చేసుకొని గాజులపల్లి ఫారెస్టు కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాలలో అక్రమంగా పర్మిట్‌లేని కలప నిలువ ఉంచిన అక్రమంగా తరలించిన కఠినంగా చర్యలు తీసకుంటామని సూచించారు. ఈ తనిఖీలలో ఫారెస్టు అధికారులు సుబ్బయ్య, రవీంద్ర నాయక్, తేజ, బీట్ అధికారులు రామకృష్ణ, రమణ తదితరులు ఉన్నారు.

## బి.ఎర్రబాడు గ్రామస్తులు
# వైసీపీలో చేరిక

**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని బి.ఎర్రబాడు గ్రామానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు గురువారం వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ వారిని పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. ఆ గ్రామానికి చెందిన బోయ వెంకటేశులు,బోయ జయరాముడు,కురువ రామదాసు,కురువ మోహన్,గొర్ల అయ్యన్న ,గొర్ల చిన్న అయ్యన్న,ఆటో సుధాకర్,ఇంకా పలువురు వైసీపీ పార్టీలోకి చేరారు.





**ఎకరలచెరువు గ్రామస్తులు వైసీపీలో చేరిక :** ఎరకలచెరువు గ్రామానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు గురువారం వైసీపీ పార్టీలో చేరారు. ట్రాక్టర్ గిడ్డయ్య,చిన్న గిడ్డయ్య,బోయ మద్దయ్య, బోయ బాలు, బోయ సురేంద్ర, ఇంకా పలువురు వైసీపీ పార్టీ తీర్థం స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, ఎంపిపి డాక్టర్ కంగాటి వెంకట రామిరెడ్డి, జడ్పిటీసీ సభ్యురాలు కె.మి సుభాషిణి, మండల కన్వీనర్ ఆర్.బి వెంకట రాముడు, ఎరకులచెరువు పోతుగల్లు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# నవరత్నాల పథకాలతో అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి : శ్రీదేవమ్మ

**క్రిష్ణగిరి, మేజర్‌న్యూస్ :** నవరత్నాల పథకాలతో అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి కల్గిందని పత్తకొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. అమకతాడు, ఎస్.ఎర్రగుడి గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు, పక్క ఇళ్ల నిర్మాణం, ఆర్.బి.కెలు, హెల్త్ సెంటర్లు, సిసి రోడ్లు, నాడునేడుతో పాఠశాలల అభివృద్ధి ఇంకా అమ్మబడి, విద్యాదివేన, వసతి దివెన కార్యక్రమాలు విజయవంతం అయ్యాయని ఆమె తెలిపారు. ఐదేళ్ల పాలనలో సి.ఎం వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని గుర్తించి ఓట్లు వేయాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు,కర్నూలు ఎంపిగా బి.వై రామయ్యను ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, ఎంపిపి డాక్టర్ కంగాటి వెంకట రామిరెడ్డి, జడ్పిటీసీ సభ్యురాలు కె.యి



సుభాషిణి, మండల కన్వీనర్ ఆర్.బి వెంకటరాముడు, పత్తికొండ మార్కెట్‌యార్డు ఉపాధ్యాక్షులు మాధవరావు, అమకతాడు సర్పంచ్ సర్వేశ్వరీ, నాయకులు బాలు, ఆర్.క్రిష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపిటీసీ సభ్యులు మధుసూధన్‌నాయుడు, ఎస్.ఎర్రగుడి గ్రామ నాయకులు వై.శేఖర్‌రెడ్డి, ఉమర్‌బాషా, సర్పంచ్ గిరిబాబు, చంద్రారెడ్డి ఇంకా పలువురు పాల్గొన్నారు.

# గడివేములలో జోరందుకున్న వైసీపీ ప్రచారం

**గడివేముల, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో గురువారం ఎన్నికల ప్రచారం వైసీపీ నాయకులు మధుసూధన్ గుప్తా, దేశం సంజీవరెడ్డి, నంద్యాల వెంకటేశ్వర్లు, మైనారిటీ నాయకుడు హోటల్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో జోరుగా కొనసాగుతుంది. గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వైసీపీ నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. వైసీపీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను అందిస్తూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టి ప్రభుత్వం వచ్చిన తర్వాత చరిత్రలో ఎప్పుడులేని విధంగా పేద, బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాయన్నారు. మళ్లీ అలాంటి పాలన రావాలంటే జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా, కాటసాని రాంభూపాల్‌రెడ్డిలను



ప్రచారంలో భాగంగా వైసీపీ నాయకులు

ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు. సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలనవి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గృహసారథి నబిరసూల్, వెంకటరత్నం, మండల నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.



ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి...

## నాన్నను గెలిపించండి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఫ్యాన్ గుర్తుకు ఓటేసి నాన్నను గెలిపించండి అని కాటసాని మాధవి లత అన్నారు. గురువారం మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి తిరుగుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నవరత్నాలను ప్రజలకు అందించిన ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డి అని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి ఎమ్మెల్యే కాటసాని రామ్ భూపాల్ రెడ్డిని గెలిపించుకుందామని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీరెడ్డి చెన్నారెడ్డి ఎంపీపీ తిప్పన్నా సర్పంచ్ బ్రహ్మయ్య ఎంపీటీసీలు గ్రామంలోని వైఎస్సీపీ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కమ్యూనికేషన్ స్కిల్స్‌పై పట్టు సాధించాలి



**పాణ్యం, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పై పట్టు సాధించాలని శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం అన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు గురువారం హైదరాబాద్ కు చెందిన బ్రెయిన్ ఓ విజన్ సంస్థ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఆఫ్ ఫ్రంట్ అంశంపై 7 రోజులపాటు సర్టిఫికెట్ ప్రోగ్రాం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కోడింగ్, అర్థమెటిక్ రీజనింగ్ తదితర అంశాలపై పట్టు సాధించినప్పుడే మంచి కంపెనీలలో ఉద్యోగం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి డాక్టర్ శేషయ్య, రాజశేఖర్ , అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎన్నికల అబ్జర్వర్ గ్రామాలలో పరిశీలన



ఎన్నికల అబ్జర్వర్‌ను స్వాగతం పలుకుతున్న అధికారులు

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** మిడ్తూరు మండల పరిధిలోని వీపనగండ్ల, చెరకుచెర్ల గ్రామంలో అసెంబ్లీ ఎన్నికల విధి నిర్వహణలో భాగంగా ఎన్నికల అబ్జర్వర్ హిమాండ్స్ శంకర్ త్రివేది డీఐజీ సందర్శించారు. ఆయనకు నందికొట్కూరు నియోజకవర్గంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసు నామినేషన్ల ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నామినేషన్ ప్రక్రియ విధానం గురించి ఎన్నికల రిటర్నింగ్ అధికారితో చర్చించారు. ఎన్నికల కార్యాలయం నందికొట్కూరులో ఎన్నికల పనులను పరిశీలించి ప్రశాంతంగా ఎన్నికలు జరుపుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట ఆత్మకూరు డీఎస్పీ శ్రీనివాసరావు, నందికొట్కూరు రూరల్ సీఐ విజయభాస్కర్, మిడ్తూరు ఎస్ఐ జగన్‌మోహన్ తదితర ఎన్నికల అధికారులు గ్రామాలలో సందర్శించడం జరిగినది.

## రానున్నది టీడీపీ ప్రభుత్వమే

### టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటపతి



మాట్లాడుతున్న వెంకటపతి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో విజయం సాధించి టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందని టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటపతి అన్నారు. గురువారం ఆయన విలేఖులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి లేదన్నారు. అందుకోసమే ప్రజలు టీడీపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలు బస్సులో ఉచితంగా ప్రయాణం చేయవచ్చన్నారు. ఇంటిలో ఎంతమంది ఆడపిల్లలు ఉన్నా ప్రతి ఒక్కరికి సంవత్సరానికి రూ. 15వేలు అందించడం జరుగుతుందన్నారు. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. పత్తికొండ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేఈ శ్యామ్‌కుమార్‌కు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగమ్మ, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి జగనన్నతోనే సాధ్యం : కాటసాని



**పాణ్యం, మేజర్‌న్యూస్ :** అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సత్తా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎస్.కొత్తూరు, గగ్గటూరు, అనుపూరు, మద్దూరు, అహల్యపురం గ్రామాలలో విస్తృతంగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి రోడ్‌షో ద్వారా ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. కొత్తూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి సందర్శించి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పాణ్యం మండలంలో కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం జరిగిందని అన్నారు.సంక్షేమం,అభివృద్ధిని చూసి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైసిపి పార్టీని మరో మారో అధికారంలోకి తెచ్చుకుందామని అన్నారు.సాధ్యం కానీ మేనిఫెస్టో ప్రజలను మళ్లీ మోసం చేయడానికి చంద్రబాబు కూటమి పేరుతో వస్తున్నారని మోసపోకుండా ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నారాయణస్వామి, వీరయ్య స్వామి, ప్రదీప్ రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రాజేశ్వరమ్మ, సుమంత్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, ఎంపీపీ హుస్సేన్‌బీ, జెడ్పీటీసీ సరళమ్మ, చందమామ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే రాష్ట్రం అభివృద్ధి : క్షీరారెడ్డి



సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేస్తున్న క్షీరా రెడ్డి

**కొలిమిగుండ్ల, మేజర్‌న్యూస్ :** కొలిమిగుండ్ల మండలం ఉమ్మాయపల్లె గ్రామం, ఉమ్మాయపల్లె తాండా గ్రామాలలో నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో బనగానపల్లె తెలుగుదేశం అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి కోడలు బీసీ క్షీరా రెడ్డి పాల్గొన్నారు. ముందుగా గ్రామ టీడీపీ , జనసేన నాయకులు ఘనస్వాగతం పలికారు. మహిళా శక్తి పథకం ద్వార ప్రతి కుటుంబంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు ఆడ బిడ్డలకు 1500రూపాయలను నేరుగా వారి బ్యాంకు ఖాతాలో తెలుగుదేశం ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. దీనితోపాటే తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అంత మందికి ఒక్కొక్కరికి ఏడాదికి 15వేల రూపాయలు , అన్నదాత పథకం ద్వార రాష్ట్రంలో ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించిందని తెలిపారు. టీడీపీ వచ్చాక నెలకు 4వేల ఫించన్ ఇంటి దగ్గరే అందజేస్తుంది. అంతేకాకుండా ఏప్రిల్ నెల నుంచే 4వేల రూపాయల ఫించన్ ఇస్తుంది పెంచిన 1000రూపాయలు, ఏప్రిల్, మే, జూన్ నెల కలిపి మొదటి నెల జులై 1వ తేదీన 7వేలు ఫించన్ అందజేస్తుంది. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తారని తెలిపారు. ఉచిత ఖర్చు ప్రయాణ పథకం ద్వార స్థానిక బస్సుల్లో మహిళలందరికీ టికెట్ లేని ప్రయాణ సౌకర్యం తెలుగుదేశం ప్రభుత్వం వస్తే కల్పిస్తుందని స్పష్టం చేశారు. 2024లో టీడీపీ, జనసేన పార్టీలు కలిసి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు రావడం తథ్యమని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 6 భవిష్యత్తు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు బీసీ క్షీరారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

## జైలుకు వెళ్లే జగన్‌కు ఓటు వేయకండి

– టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు, మేజర్‌న్యూస్(ప్రతినిధి):** జైలుకు వెళ్లే జగన్‌కు ఓటు వేయవద్దని, రాష్ట్రాభివృద్ధికి పాటుపడే చంద్రబాబుకు పట్టం కట్టాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం నగరంలోని తన కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఐదేళ్లపాటు ప్రజలను పీల్చిపిప్పి చేసిన జగన్ జూన్ 4తర్వాత జైలుకు వెళ్లడం తథ్యమన్నారు. జగన్‌కు, వైసీపీకి ఓటు వేసి మీ పవిత్రమైన ఓటుకున్న విలువను వృథా చేసుకోవద్దన్నారు. అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం పరితపించే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఓటు వేయాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తప్పక అధికారంలోకి వస్తుందన్నారు.

## ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా నిఘా కట్టుదిట్టం చేసిన పోలీసులు

### ఎన్నికలు సమీపిస్తున్న వేళ చెక్‌పోస్టులలో ముమ్మర తనిఖీలు

### జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి



**పాణ్యం, మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లాలో ప్రశాంత ఎన్నికల లక్ష్యంగా పోలీస్ అధికారులు అన్ని చర్యలు చేపడుతున్నారు. జిల్లాలోకి ప్రవేశించు అన్ని మార్గాలలో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి అక్రమంగా నగదు, మద్యం, గంజాయి మొదలగునవి జిల్లాలోకి ప్రవేశించకుండా నిరంతరం తనిఖీలు చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి అంతర్ జిల్లా చెక్‌పోస్ట్ అయిన తమ్మరాజు పల్లె చెక్‌పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు జారీ చేయడం జరిగింది.ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అక్రమ రవాణాకు అడ్డుకునేందుకు జిల్లా సరిహద్దులలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని, చెక్‌పోస్టుల్లో షిఫ్ట్ ల వారీగా విధులు నిర్వహిస్తున్నందున 24 / 7 సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని , ఏదైనా అనుమానం వస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. ప్రజలను ప్రలోభాలకు గురి చేయుటకు అక్రమంగా నగదు, మద్యం,గంజాయి, విలువైన బహుమతులు మొదలగునవి అక్రమ రవాణా జరగకుండా నిరంతరం తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు పాణ్యం ఇన్స్పెక్టర్ నల్లప్ప గారు, కేంద్ర సాయుధ బలగాలు, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య





సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తున్న ఫిరోజ్

### నంద్యాల ఓల్డ్ టౌన్

# రూపురేఖలు మారుస్తాం

### - ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల, మేజర్‌న్యూస్‌బ్యూరో :** నంద్యాల పట్టణంలోని పాత పట్టణమైన ఓల్డ్ టౌన్ రూపురేఖలు మారుస్తామని ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. గత 20 ఏళ్ళుగా పాత పట్టణాన్ని పాలకులు విస్మరించారని ఆరోపించారు. గురువారం ఆయన 3వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలతోపాటు ప్రజా మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. జనసేన అభిమానులతో కలసి ఆయన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ నంద్యాలలో తెలుగుదేశం విజయాన్ని ఆపలేరన్నారు. ఓటమి భయంతో వైసీపీ నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారన్నారు. ప్రజలకు మంచి జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు.

**పేద ప్రజలకు వరాలు సూపర్ సిక్స్**

**: ఎన్ఎండి ఫాజిల్**



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఫాజిల్

చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పేద ప్రజలకు వరాలని, ప్రజలకు మేలు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఎన్ఎండి ఫాజిల్ అన్నారు. రైతునగరంలో టీడీపీ నాయకులు గుంటుపల్లి హరిబాబు, కోమల మధు, బంగారు సుబ్బారావు, బంగారు శ్రీనివాసులు, లింగారెడ్డి, సుబ్బయ్య, భాస్కర్‌రెడ్డి, రవి, తిరయ్యల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన హామీలు పేద ప్రజలకు వరాలని, ప్రజలకు మేలు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని మనం గుర్తు పెట్టుకోవాలన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేసిందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, శబరిలను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఫయాజ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**వైసీపీ ప్రభుత్వం ప్రజలకు అన్యాయం**

**: ఎన్ఎండి ఫయాజ్**

వైసీపీ ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేస్తోందని ఎన్ఎండి ఫయాజ్ అన్నారు. 37వ వార్డు నందమూరినగర్‌లో వార్డు టీడీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఉమ్మడి కూటమితో ప్రజల ముందుకు వస్తున్నామన్నారు. ప్రజా మేనిఫెస్టోకు మంచి స్పందన వచ్చిందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, మామిడి నాగరాజు, ఉషారాణి, లక్ష్మీనారాయణ, ప్రసాద్, షబ్బీర్, ఖలీల్, ఉమా కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

---

### ఫ్యాన్ గుర్తుకు ఓటు వేదాం...

# సంక్షేమ పథకాలను కొనసాగించుకుందాం

### మండల జేసిఎస్ కన్వీనర్ బోరా మల్లికార్జునరెడ్డి



బుగ్గన చేపట్టిన అభివృద్ధి గురించి వృద్ధురాలికి వివరిస్తున్న బోరా మల్లికార్జునరెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సంక్షేమ పథకాలను కొనసాగించుకుందామని మండల జేసిఎస్ కన్వీనర్ బోరా మల్లికార్జునరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఊటకొండ గ్రామంలో స్థానిక గ్రామ వైకాపా నాయకులతో కలిసి మండల జేసిఎస్ కన్వీనర్ బోరా మల్లికార్జునరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ వైకాపా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, మేనిఫెస్టోల గురించి ప్రజలకు వివరించారు. అలాగే ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి గడిచిన ఐదేళ్ళ కాలంలో మండలంలో చేపట్టిన అభివృద్ధి గురించి కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మంత్రి బుగ్గనను గెలిపించుకుందామని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మద్దయ్య, స్థానిక వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈవీఎంలపై అవగాహన సదస్సు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో గురువారం ఈవీఎంపై 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి భార్గవతేజ అవగాహన సదస్సు నిర్వహించారు. శిక్షణ పొందిన 50మంది అధికారులు ఎన్నికల విధులు నిర్వహించనున్న బృందాలకు శిక్షణ ఇచ్చారు. ఈవీఎంలు కనెక్షన్లు ఇవ్వడం, వీవీప్యాట్‌లలో పేపర్లు లోడ్‌చేయడం వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది పోలింగ్ రోజున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవగాహన కలిగి ఉండాలన్నారు.



మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి భార్గవతేజ

---

### ఆటో నగర్‌కు

# 32 ఎకరాలు ఇచ్చిన ఘనత బాబుది

- సునామీ సృష్టించి... రుణం తీర్చుకుంటాం
- చంద్రబాబు ఆటోనగర్‌గా నామకరణం చేస్తా
- ఆటోనగర్ సమస్యలు పరిష్కరిస్తా - మాజీ మంత్రి ఫరూక్



ఫరూక్‌ను గజమాలతో సన్మానిస్తున్న ఆటోనగర్ కార్మికులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్:** ఇండి యా చరిత్రలో నంద్యాల ఆటో నగర్‌కు ప్రభుత్వ స్థలం 32 ఎకరాలు ఇచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. తెలుగుదేశం హయాంలో ఆటో నగర్ పురుడు పోసుకుందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆటోనగర్‌ను అభివృద్ధి చేసిందన్నారు. ఆటోనగర్ అసోసియేషన్ నాయకులు పెద్ద సంఖ్యలో నంద్యాల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, ఎన్ఎండీ ఫిరోజ్, న్యాయవాది తులసిరెడ్డిల సమక్షంలో పార్టీలో చేరారు. నంద్యాల ఆటో నగర్ అసోసియేషన్ నాయకులు జాకీర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ ఆటోనగర్ వాసులు పట్టణంలో ఉన్న సమయంలో ఎన్నో ఇబ్బందులు పడేవారన్నారు. వారి సమస్యలు దృష్టిలో పెట్టుకొని 1996లో బాబు దృష్టికి తీసుకొని రావడమంతో వారికి స్థలాలు కేటాయించారన్నారు. 2004 నుంచి అధికారం చేపట్టిన ప్రభుత్వాలు ఆటో నగర్ సమస్యలు పట్టించుకోలేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో నగర్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అధికారం వచ్చిన వెంటనే చంద్రబాబు ఆటో నగర్‌గా నామకరణం చేస్తామన్నారు. తులసిరెడ్డి మాట్లాడుతూ ఇన్నేళ్ళు అధికార పార్టీ నాయకుల చేతుల్లో మున్సిపాలిటీలో ఉన్న ఆటో నగర్‌కు చేసిందేమి లేదన్నారు. ఫిరోజ్ మాట్లాడుతూ ఆటో నగర్‌లో సమస్యలను పరిష్కరిస్తామని చెప్పడం కాదు చేసి చూపిస్తామన్నారు. ఆటో నగర్ అసోసియేషన్ నాయకులు జాకీర్ మాట్లాడుతూ ఇండియా చరిత్రలో నంద్యాల ఆటో నగర్‌లో ప్రభుత్వ స్థలం 32 ఎకరాల భూమిని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేటాయించారన్నారు. రానున్న ఎన్నికల్లో సునామి సృష్టిస్తామన్నారు. పార్టీలో చేరిన ఆటోనగర్ కార్మికులు చంద్రబాబు రుణాన్ని తీర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆటో నగర్‌లో 5వేల మంది పని చేస్తున్నారన్నారు. దాదాపు 30వేల ఓట్లు ఉన్నాయన్నారు. పెద్దాయన ఫరూక్ అభివృద్ధి చేస్తారని టీడీపీలో చేరామన్నారు. పదిరోజులు కష్టపడి ఇంటింటికి తిరిగి పెద్దాయనకు 30వేల మెజార్టీ తీసుకువస్తామన్నారు. కోట్లు విలువ చేసే స్థలం ఇచ్చిన బాబు రుణం తీర్చుకుంటామని, ఈ జన్మలో కాదు వచ్చే జన్మంటూ ఉంటే అప్పుడు కూడా రుణం తీర్చుకుంటామని పేర్కొన్నారు. ఆటో నగర్ కార్మికులు నమ్మితే ప్రాణాలు ఇవ్వడానికైనా వెనకాడబోమన్నారు. గత నాయకులను విమర్శించనని, మాకు రోడ్లు, కాల్వలు, మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబును, నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఫరూక్, నంద్యాల ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరిలను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మిద్దె హుసేన్, ఈగల్ పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఫిరోజ్



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

### జూనియర్ కళాశాలలపై

# చర్యలు తీసుకోవాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఎండకాలం సెలవులను ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న డిమాండ్ చేశారు. గురువారం నగరంలో సెలవు దినాల్లో కూడా కళాశాల నిర్వహిస్తున్న కళాశాలకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడి వారిని ఇళ్లకు పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభం కాక ముందే ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ తరగతులను నిర్వహిస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అశోక్, మౌలాలి, శ్రీను, సూరి, సురేంద్ర పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసే దమ్ము

# చంద్రబాబుకు ఉందా : విరుపాక్షి

◆ విప్లవ రథంలా సాగిన విరుపాక్షి ప్రచార రథం..

◆ బంటుపల్లి, చెల్లిచెలిమల గ్రామాల్లో వైసిపి విస్తృత ప్రచారం


బంటుపల్లి గ్రామంలో ప్రచారంలో మాట్లాడుతున్న విరుపాక్షి

**ఆలూరు, దేవనకొండ, మేజర్‌న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి నాయకుడు చంద్రబాబు నాయుడు కు ఒంటరిగా పోటీచేసే దమ్ము ఉందా అని ఆలూరు వైసిపి ఎంఎల్ఏ అభ్యర్థి బుసినే విరుపాక్షి ఘాటుగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా గురువారం దేవనకొండ మండలంలోని బంటుపల్లి,చెల్లచెలిమల గ్రామాల్లో వారు విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో అక్క,చెల్లెమ్మలు తిలకందిద్ది మంగళహారతులు ఇచ్చారు.అనంతరం ప్రచారం రథం ముందు విప్లవంలా సాగారు.అనంతరం వారు మాట్లాడుతూ జగనన్న మనకోసం వందలసార్లు బటన నొక్కారని కాని జగనన్న కోసం రెండు సార్లు ఈవిఎం యంత్రంపై ఫ్యాన్ గుర్తుకు బటన్ నొక్కాలని వారు పిలుపునిచ్చారు.అలాగే చంద్రబాబు ఎన్నికల జిమ్మిక్కులు చేస్తున్నారని చంద్రబాబు చంద్రముఖి మాదిరిగా అబద్ధాలతో గెలవాలని చూస్తున్నారని ఆరు పథకాలను ఎలా అమలు చేస్తావో ప్రజలకు చెప్పాల్సిన భాద్యత చంద్రబాబుపై ఉందన్నారు.జగనన్న ను ఎదర్కోవడానికి దుష్టచతుష్టమయులు ఏకమైనా జగనన్న దమ్మున్న నాయకుడు ఒంటరిగా బరిలో దిగుతున్నారని సింహం లా ఎన్నికల్లో నిలబడ్డారని అన్నారు. ఊపిరి ఉన్నంతరవకు మీ కోసం కష్టపడుతామని నా కోసం రాజకీయాల్లోకి రాలేదని మీ బిడ్డగా ఆశీర్వదించాలని విరుపాక్షి ప్రజలను కోరారు.నాకు కుటుంబంతో సమానంగా నియోజకవర్గ ప్రజలను వారి కష్టాలను పాలు పంచుకుంటానని అన్నారు.గతంలో కొంతమంది పాలకులు డబ్బే ధ్యేయంగా ఆలూరులో పనిచేశారని నేను డబ్బుకోసం రాలేదని నాకున్న రైల్వే కాంట్రాక్టరు చాలని అన్నారు. వారిలాగ డబ్బుకోసం పనిచేయకుండా ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజలకు తాగునీరు,సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని ప్రజలకు కావాల్సింది కేవలం రోడ్లు, విద్య, వైద్యం, తాగునీరు అందుబాటులో ఉంటే చాలని అన్నారు.ప్రతి రైతును హంద్రీనీవా నుండి నీరందించి భూములను సశ్యశ్యామలం చేస్తామని అందుకు ప్రజలు సహకరించాలని వచ్చే ఎన్నికల్లో రెండు ఓట్లు ఎంఎల్ఏగా తనకు,ఎంపిగా బి.వై.రామయ్యకు రెండు సార్లు బటన్ నొక్కాలని అన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్,మండల కన్వీనర్ తపాల శ్రీనివాసులు, దివాకర్ నాయుడు, ఎంపిపిలు ముంబా, మోహన్‌రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారదులు పాల్గొన్నారు.


మహిళలతో ర్యాలీగా వెళ్తున్న విరుపాక్షి ప్రచార రథం


విరుపాక్షికి తిలకం దిద్దుతున్న చెల్లెమ్మ,


ప్రచారంలో మహిళలను ఓటు అడుగుతున్న విరుపాక్షి

# వామ్మో .. ఇదేమి జన జాతర..!!

★ వైసిపిలోకి ఒకేరోజు 2000 మంది తీర్థం

★ బుట్టా శిభిరంలో ఆనందోత్సావం

★ జగనన్న పాలనపై నమ్మకంతోనే ముందుకు వచ్చాం

★ మీ అందరి ఆశీర్వాదం అందించండి: బుట్టా



**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** వామ్మో.. ఇవేమి చేరికలు అని ముక్కున వే లేసుకునే విదంగా గురువారం బుట్టారేణు, బుట్టా నీలకంఠ సమక్షంలో వైకాపా కార్యలయ ప్రాంగనం కిక్కిరిసి పోయింది.. ఒకే రోజు 2000 మంది చేరికలు అంటే మాటాలా అంటూ రాజకీయ విశ్లేషకులు చర్చించుకేంత పని పట్టిండి.. చేనేతపురిలో ఇంతగా మార్పులు ఎందుకు అనే గుసగుసలు వినిపిస్తున్నాయి.. గోనెగండ్ల, నందవరం, ఎమ్మిగనూరు పట్టణం నుండి వచ్చిన జనంతో బుట్టా రేణుక శిభిరంలో ఆనందోత్సవం రేకెత్తింది.. జగనన్న అందిస్తున్న పాదదర్శకమైన పాలన నచ్చె బుట్టా రేణుకమ్మ గెలుపు నాంది పలకడం జరుగుతుందన్నారు. గోనెంగండ్ల మండలం మురళినాయుడు బిజేపి మండల కన్వినర్ సుధనాయుడు, ఓబులేసు, దస్తగిరి, టిడిపి మాజీ ఎంపిటిసి టి. కృష్ణమూర్తి, హ మాలీ సంఘం నేతలు రంగస్వామి, రవి, మునిస్వామి, వెంకటేష్, బిసి కాలనీ ప్రజలు 600 మంది, పెద్దమరివీడు నుండి 200 మంది, నందవరం మండలం కనకవీడు పేట నుండి 100 మంది, పట్టణంలోని మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహమ్మద్ ఆద్వర్యంలో 400 మంది గోనెగడ్ల టైలర్స్ సంఘం నుండి 200 మంది, జనసైనికులు 500 మంది ఇలా చేరికలతో వైకాపా అనందంగా ఉంది.. పార్టీలోకి అంత మందిని అభ్యర్థి బుట్టా రేణుక కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

## ఘనంగా కంగాటి రామ్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ :** పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ తనయుడు పత్తికొండ నియోజకవర్గం వైకాపా యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, వైకాపా నాయకులు, కార్యకర్తల నడుమ భారీకేక్‌ను కంగాటి రామ్మోహన్‌రెడ్డి కట్ చేశారు. మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు కంగాటి రామ్మోహన్‌రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.


కంగాటి రామ్మోహన్‌రెడ్డికి కేక్‌ను తినిపిస్తున్న తల్లి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

# సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు

- పతనమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ
- పారిశ్రామిక రంగానికి ప్రాధాన్యత
- మాజీ మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా


ప్రచారం నిర్వహిస్తున్న ఫరూక్ చిత్రంలో భూమా, తులసిరెడ్డి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్నదే తెలుగుదేశం పార్టీ నినాదమని మాజీ మంత్రి ఫరూక్ అన్నారు. జగన్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనమైందని ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక పారిశ్రామిక రంగానికి ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి భూమా బ్రహ్మానందరెడ్డి, విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఏవి సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డితో కలసి ఆయన ఊడుమాల్పూరం, అయ్యలూరు గ్రామాల్లో పర్యటించారు. టీడీపీ నాయకులు కళ్యాణ్, శివమణిరెడ్డి, శ్రీనివాసరెడ్డి,రామిరెడ్డి, మురళీధర్‌రెడ్డి, లోకేష్‌రెడ్డి, త్రీలింగేశ్వరరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, లోకేష్, ఆయుబ్, ఆలి, సర్పంచ్ ఓబులేసు, మాజీ సర్పంచ్ శ్రీను, వర్మ, మహేశ్వరరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వీర భద్రయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నేతలు ప్రజా మేనిఫెస్టోను సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఊడుమాల్పూరం వైసీపీ నాయకుడు నారాయణరెడ్డి టీడీపీలో చేరారు. ఫరూక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతతో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా చేయగల సమర్థుడు చంద్రబాబు నాయుడన్నారు. ఆయనను ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఏప్రిల్ నెల నుంచి రూ. 4 వేల పింఛన్‌ను అందిస్తామన్నారు. నిరుద్యోగ యువతకు సంవత్సరానికి రూ. 4 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్ సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్‌గా నిలవాలంటే చంద్రబాబు సారథ్యంలో ప్రభుత్వం ఏర్పడాలన్నారు. యువత కలల సౌదం ఆయనతోనే సాధ్యమన్నారు. ఏవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ హక్కులను కాపాడటానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. హక్కులను చట్టబద్ధంగా అమలు చేసి సాధికార సంక్షేమాన్ని అందిస్తామన్నారు. తాతిరెడ్డి తులసిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలపడమే లక్ష్యంగా చంద్రబాబు మన ముందుకు వస్తున్నారన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మిద్దె హుసేన్, ప్రసాద్‌రెడ్డి, గంగిశెట్టి విజయ్ కుమార్, మధుసాయి, విశ్వనాథ్‌రెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, జ్వాలా తిరుమలేష్, శ్రీనివాసులు, గురునాథ్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రామిరెడ్డి, మారం వినయ్, మనోహర్, మహబూబ్ వలి, మధుమోహన్, చలపతి, రామయ్య, జయసింహారెడ్డి, అవినాష్‌రెడ్డి, వెంకట స్వామి, మద్దికేర కైలాస్, సతీష్‌కుమార్, సురేంద్రనాథ్‌రెడ్డి, మధు, విశ్వనాథ్‌రెడ్డి, నాయుడు, జనసేన, తెలుగుదేశం అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


అభివాదం చేస్తున్న ఎన్ఎండి ఫరూక్

అంగవైకల్యం ఉన్న పాపకి

## పింఛన్ మంజూరు : గురివిరెడ్డి

**కొలిమిగుండ్ల, మేజర్‌న్యూస్ :** కొలిమిగుండ్ల మండలం మదనంతపురం గ్రామంలో రఘునాథరెడ్డి కూతురు 6సం॥ పాపకి అంగవైకల్యంతో ఉండటం వలన మండల కన్వీనర్ అంబటి గురివి రెడ్డి ఫించన్ అందజేయడం జరిగింది. ఈ ఫించన్ రావడానికి కృషి చేసిన బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాప తల్లిదండ్రులు కృజ్ఞతలు తెలిపారు.


ఫించన్ అందిస్తున్న దృశ్యం

# చంద్రబాబు నాయుడుతోనే ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి

- ఉద్యోగాలు కావాలంటే చంద్రబాబు రావాల్సిందే
- బుడ్డా రాజశేఖర్ రెడ్డి, బైరెడ్డి శబరి



మహానంది మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న బుడ్డా, శబరి

**మహానంది, మేజర్‌న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగం రావాలన్నా ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వస్తేనే అది సాధ్యమవుతుందని శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిలు పేర్కొన్నారు. గురువారం మహానంది, శ్రీనగరం, అల్లీ నగరం, బుక్కాపురం, తమ్మడపల్లి, నందిపల్లి, తిమ్మాపురం గ్రామాలలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రజాపాలన అస్తవ్యస్థంగా మారిందని రాష్ట్రంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజలు త్రాగునీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే నాయకులు ప్రజాపాలన మరచి రైతుల పోలాలను ఎలా స్వాధీనపరచుకోవాలా, రాష్ట్రాన్ని ఎలా తాకట్టు పెట్టాలా అని చూస్తున్న ఈ వైకాపా ప్రభుత్వానికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని వారు కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ప్రలోభాలకు గురికాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే నాయకుడైన చంద్రబాబు నాయుడును గెలిపించేందుకు సైకిల్ గుర్తుపై ఓటును వేసి గెలిపించుకోవాలన్నారు. వీరివెంట మండల టీడీపీ కార్యకర్తలు, నాయకులు, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవ్వ,తాతల పెన్షన్ కష్టాలు



పెన్సన్ కోసం మీ సేవ కేంద్రానికి వెళ్తున్న రాము నాయక్,

**ఆలూరు,మేజర్ న్యూస్ః**
ఆలూరు మండలంలోని అవ్వ,తాతల పెన్షన్ కష్టాలు ఎన్నికల సమయంలో పెరిగిపోయాయి.టిడిపి నాయకులు ముందునుంచి పెన్సన్‌లను సచివాలయ అధికారులతో పంపిణీ చేయాలని చెబుతున్నా వైసిపి ప్రభుత్వం కేవలం టిడిపిని ప్రజల్లో ఇరుకున పెట్టాలని పెన్సన్‌లను వారి బ్యాంకు ఖాతాలోకి జమచేస్తామని లేని వారికి నేరుగా సచివాలయాల్లో ఇస్తామని చెప్పారు.కాని అవ్వ,తాతలు ఒకటో తేది వచ్చినవెంటనే మీ సేవ కేంద్రాల దగ్గరకు పరుగులు తీశారు.పెన్సన్‌ల కోసం వారు ఉదయం నుండి మద్యాహ్నాం వరకు ఎండకు దూర ప్రాంతాల నుండి సైతం ఆలూరు వచ్చారు.అందులో భాగంగా అరికెర తాండకు చెందిన రనాము నాయక్ తనకు తోడుగా ఒకరిని వెంట తెచ్చుకొని నగదును విత్ డ్రా చేసుకున్నారు.కొంతమంది నగదును డ్రా చేసుకునేందుక వెలితే మీది జీరో అకౌంట్ ఉందని వెయ్యి రూపాయలు డిపాజిట్‌గా నమోదు చేసుకున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా ప్రజల అభ్యర్థనను పక్కన పెట్టిన ప్రభుత్వం ఖాతాలు ఉన్న వారికి నేరుగా వారి అకౌంట్లలో జమ చేసినా వాటిని తీసుకోవడానికి అవ్వ,తాతలకు ఇబ్బందులు తప్పలేదు.ఈ సారి కూడా పెన్సన్ కష్టాలు వారికి తప్పలేదు ఇక వికలాంగుల సంగతి దేవుడెరుగు..

# కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషి

- బుడగ జంగాల రాష్ట్ర నాయకులు

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :-**
రాష్ట్రంలోని టీడీపీ, జనసేన, బీజేపి బలపరచిన అభ్యర్థుల గెలుపుకు తమవంతుగా కృషి చేస్తామని బుడగజంగాల జాతీయ అధ్యక్షుడు తాటికొండ నారాయణ, రాష్ట్ర ప్రతినిధి తాటికొండ బుగ్గరాముడులు తెలిపారు. బుధవారం బండిఆత్మకూరు మండలంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వమ ఏర్పడ్డాక బుడగజంగాల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించిందని తమ పిల్లలకు కనీసం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వ ఉందన్నారు. ఎస్సీ కులాలలోని 59 ఉప కులాల వర్గీకరణకు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ హామీ ఇవ్వడంతో పాటు కూటమి నాయకులు అందుకు మద్దతు తెలిపారన్నారు. 2004లో వర్గీకరణను విస్మరించి 2008 నుండి ప్రభుత్వాలు బుడగజంగాలను పట్టించుకోవడంలేదని కూటమి గెలుపుకై అహర్నిశలు కృషి చేస్తామని తాటికొండ బుగ్గరాముడు తెలిపారు. ప్రజలందరూ కూడా కూటమి అభ్యర్థుల గెలుపుకై తమ విలువైన ఓట్లు వేయించి గెలిపించాలని పిలుపునిచ్చారు. వీరితో పాటు కార్యక్రమంలో ఎంఆర్‌పీస్ నాయకులు పూల సుబ్బన్న, శేఖర్, సుంకన్న, రామదాసు, మహేష్‌తారక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న బుడగజంగాల నాయకులు

# నంద్యాలను అభివృద్ధి చేసింది తెలుగుదేశం

- టీడీపీ విజయం తథ్యం
- నంద్యాల ప్రజాగళం సభలో ఎన్ఎండి ఫరూక్
- బైరెడ్డి శబరి



మాట్లాడుతున్న ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**
నంద్యాలను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ అని మాజీ మంత్రి ఫరూక్ అన్నారు. ప్రజల్లో ఉత్సాహం చూశాక సైకో పార్టీకి డిపాజిట్ రాదని అర్థమైందన్నారు. చంద్రబాబు క్రియేట్ చేసి రికార్డులు చంద్రబాబే బద్దలు కొడతారని అన్నారు. గురువారం 1వ వార్డు కౌన్సిలర్ నాగార్జున, 2వ వార్డు టీడీపీ నాయకులు ఉంగా జాకీర్, ఖాదర్ కింగ్, జిలానీ, కొమ్ము హరి, రసూల్, 3వ వార్డు టీడీపీ ఇన్‌చార్జ్ ఇక్బాల్, 5వ వార్డు టీడీపీ ఇన్‌చార్జ్ అజీమ్ ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో టీడీపీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, ఎన్ఎండి ఫాజిల్, ఎన్ఎండి ఖలీల్‌లు పాల్గొన్నారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. మహిళలు హారతులు ఇచ్చి గజమాలలతో ఘన స్వాగతం పలికారు. ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డినే అన్నారు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు ఒక్క పిలుపుతో అమరావతి రైతులు 35 వేల ఎకరాలు ఇచ్చారన్నారు. 2019లో అమరావతిలో భూమి విలువ ఎంత, ఇప్పుడు ఎంత, జగన్ వచ్చాక అక్కడ భూముల ధరలు పెరిగాయా, తగ్గాయా అని ప్రజలకు గమనించాలని కోరారు. సైకో డబ్బులు ఇస్తారని ఓట్లు వేస్తే ఇంక అంతే సంగతులు అన్నారు. తాను పదవిలో ఉన్నంత కాలం ఏ ముస్లింకైనా అన్యాయం జరిగిందా అని ప్రశ్నించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లింలకు 50 ఏళ్లకే పింఛన్ అందజేస్తామన్నారు. హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు రూ.లక్ష ఇస్తామని అన్నారు. మైనార్టీ కార్పోరేషన్ ద్వారా రూ.5 లక్షలు వడ్డీ లేని రుణం అందజేస్తామన్నారు. ఇమామ్‌లను ప్రభుత్వ ఖాజీలుగా ఇస్తామన్నారు. నూర్‌బాషాలకు కార్పోరేషన్ ద్వారా ఏటా రూ.100 కోట్లు ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్ కొనసాగేలా పోరాడుతామన్నారు. జగన్ దోపిడి దారుడని, కొత్త చట్టం తెచ్చి జగన్ పట్టా ఇస్తారంటా అన్నారు. ప్రజల ఆస్తి హక్కు పత్రం పై జగన్ ఫోటో వేసుకుంటూ ప్రజల ఆస్తులపై జగన్ పెత్తనం ఏంటని ప్రశ్నించారు. జగన్ తెచ్చిన ల్యాండ్ గ్రామింగ్ చట్టం రద్దు పై చంద్రబాబు రెండో సంతకం ఉంటుంద న్నారు. త్వరలో నంద్యాలకు మంచి రోజులు వస్తున్నాయన్నారు. బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రజలందరికి న్యాయం జరిగేలా చంద్రబాబు మేనిఫెస్టో ఉందన్నారు. ప్రజా మేనిఫెస్టోకు ప్రజల నుంచి మంచి స్పందన ఉందన్నారు. 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌కు తెదేపా కట్టుబడి ఉందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తామన్నారు. చంద్రబాబు పాలనలో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మారుస్తామన్నారు. ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాలలో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమన్నారు. తెదేపా మేనిఫెస్టోతో వైసీపీలో ఆందోళన మొదలైందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ గంగిశెట్టి విజయ్‌కుమార్, మిద్దె చిన్న హుసేని, కొట్టాల శివనాగిరెడ్డి , టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్ఎండి ఫరూక్

# టీడీపీలో చేరిన బీరవోలు వైసీపీ నాయకులు

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**



పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న బీసీ ఇందిరమ్మ

బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీరవోలు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు మల్లు రామసుబ్బారెడ్డి, బెలుం మోహన్ రెడ్డి, బెలుం మహేశ్వర రెడ్డి, రమేష్ రెడ్డి, బెలుం మద్దిలేటి రెడ్డి, నారాయణ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తలారి నాగేంద్రుడు, తలారి పుల్లయ్య, తలారి వెంకట రమణ, తలారి బాలుడు, రమేష్ , టైలర్ తిమ్మయ్య తదితర 45 కుటుంబాలు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ పార్టీ కండువాలు కప్పి పార్టీలోక సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధే తప్ప తర్వాత ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడిని గెలిపించుకుంటే అటు సంక్షేమం, ఇటు అభివృద్ధి రెండు సాధ్యమవుతాయని తెలిపారు.

# వైకాపా మేనిఫెస్టోతో ప్రజలలో నిరాశ : కోట్ల


టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను ప్రదర్శిస్తున్న కోట్ల, నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః**
వైయస్ఆర్‌పార్టీ, సిఎం జగన్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో రాష్ట్ర ప్రజలలో నిరాశ మిగిల్చిందని, అయితే నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోతో రాష్ట్ర ప్రజలలో నూతన వెలుగులు నింపుతుందని నియోజకవర్గ కూటమి అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కొలుపల్లె గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి విడుదల చేసిన మేనిఫెస్టో కరపత్రాలను కోట్లతో కలిసి టిడిపి నాయకులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా కోట్ల మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒక్క టిడిపితోనే సాధ్యమవుతుందని, నారా చంద్రబాబునాయుడితోనే సంక్షేమం ప్రతి ఒక్కరికి అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్, కొలుపల్లి శివారెడ్డి, బూరుగల చిన్నకృష్ణ, గొల్ల రామ్మోహన్‌యాదవ్, చంద్రపల్లి ఆచారి, కొమ్మెమర్రి వెంకటరాముడు, హేమంత్‌కుమార్‌రెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, గుడిపాడు రమణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించండి : మాండ్ర

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :**
ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్యను, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి తెలిపారు. గురువారం కొత్తపల్లి మండలంలో ఎన్నికల శంఖారావం కార్యక్రమంలో భాగంగా రోడ్‌షో నిర్వహించారు. ముందుగా సంఘమేశ్వరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కపిలేశ్వరం, పాతమాడుగుల, ఎర్రమఠం, ముసలిమడుగు, గుమ్మడాపురం, శింగరాజుపల్లి గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ అప్పుల పాలైన రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందన్నారు. వైఎస్సార్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి అభివృద్ధి లేదన్నారు. అప్పులు పెరిగిపోయాయని అన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందన్నారు. నిరుద్యోగులు ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. జగన్‌రెడ్డి బటన్ నొక్కడమే తప్ప అభివృద్ధిని ఎక్కడా పట్టించుకోవడం లేదని అన్నారు. ఇతర పట్టణాల నుంచి వచ్చిన ఇంపోర్టెడ్ నాయకులకు ఓటు వేయవద్దని పిలుపునిచ్చారు. నందికొట్కూరు అభివృద్ధి జరిగిందంటే తెలుగుదేశం పార్టీ హయాంలోనే జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే టీడీపీ అభ్యర్థులను ఓటు వేసి గెలిపించాలని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎత్తిపోతల పథకాలు మంజూరు చేయించి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని అన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్యత తమదే అన్నారు. అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారపురెడ్డి, మాజీ కన్వీనర్ జడ్డు వెంకట్‌రెడ్డి, క్లస్టర్ కోఆర్డినేటర్ లింగస్వామి గౌడు, టీడీపీ నాయకులు లింగన్న, పరమేశ్వర్‌రెడ్డి, ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, రహీంఖాన్, రాజు, శివారెడ్డి, బుచ్చిరెడ్డి, పుల్లయ్య, బీజేపీ మండల అధ్యక్షులు శంకర్ గౌడు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాండ్ర శివానందరెడ్డి

# విద్యార్థులకు అవగాహన సదస్సు



మాట్లాడుతున్న డాక్టర్ రామకృష్ణారెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**
నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ కళాశాల మొదటి సంవత్సరం రెండో సెమిస్టర్ అయిపోతున్న విద్యార్థులకు న్యూ ఎడ్యుకేషన్ పాలసీపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎస్‌పి కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు వేసవి కాలంలో చేయాలని సీఎస్‌పీలో భాగంగా వారు నివశించే పరిసరాల ప్రాంతంలో కాని వారి ఊరిలో కాని ప్రాజెక్టు చేయడం వల్ల వారి చుట్టూ ఉన్న పరిసరాల ప్రాంతీయ సమస్యలు ప్రభుత్వ, ఇతర అంశాలపై అవగాహన కలుగుతుందని వాటిని ప్రాజెక్టుగా తీసుకుని రికార్డు రూపంలో కళాశాలలో అందజేసిన తరువాతనే వారు మూడో సెమిస్టర్ నుంచి నాలుగో సెమిస్టర్‌లోకి వస్తారన్నారు. కళాశాల అధ్యాపకులు రామకృష్ణ మాట్లాడుతూ ఏవైనా ఉంటే సీఎస్‌పి ప్రాజెక్టు కళాశాల కో ఆర్డినేటర్, కళాశాల అధ్యాపకుడు అయిన డాక్టర్ సురేష్‌ను అడిగి తెలుసుకోవాలని సూచించారు.

కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఈ కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు వల్ల ప్రాంతీయ సమస్యలు తెలుసుకోవడమే కాక వాటి పరిష్కార మార్గాలు సమాజంలో మెలకువలు నైపుణ్యాలు తెలుసుకోవడానికి విద్యార్థులకు అవకాశం లభిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థుల సందేహాలకు సీఎస్‌పి ప్రాజెక్టు కో ఆర్డినేటర్ డాక్టర్ సురేష్ సందేహాలను నివృత్తి చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టుపై ఓరియెంటేషన్ కార్యక్రమం :రామకృష్ణా డిగ్రీ కళాశాల స్వామి వివేకానంద ఆడిటోరియంలో మొదటి సంవత్సరం రెండో సెమిస్టర్ అయిపోయిన విద్యార్థులకు కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు అంశంపై కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ సంబంధ అనుభవాలు ద్వారా కలుగుతాయని మీరు తీసుకొనే అంశం మీ ఊరి మీ నివాస ప్రాంతాల దగ్గరలో తీసుకుని చేసుకుంటే మంచిదన్నారు. సమాజంలో ఎలా ఉండాలి అనే వ్యక్తిత్వ నైపుణ్య అంశాలు కూడా వృత్తి పొందుతాయన్నారు. 8 లేదా 6 వారాలు సీఎస్‌పి ప్రాజెక్టు తరువాత మీరు గ్యాదర్ చేసిన అంశాలను థీసిస్ ప్రాజెక్టు రిపోర్టును కళాశాలకు సమర్పించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సర్వీస్ ప్రాజెక్టు ఎంతో ఉపయోగపడుతుందని నిజాయితీగా పనిచేసి డేటాను ప్రాజెక్టును కళాశాలకు సమర్పించాలన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## కోట్ల విజయానికి ఆర్యవైశ్యులు కృషి చేయాలి


ప్రచారంలో పాల్గొన్న ఆర్యవైశ్య టిడిపి నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్ః**
డోన్ నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి విజయానికి పట్టణంలోని ఆర్యవైశ్యులు కృషి చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోట్రికే వెంకటఫణిరాజ్, ఆర్యవైశ్య యువజన నాయకులు తల్లంకి శ్రీనివాసులు, ఓంప్రకాశ్, టిడిపి ఆర్యవైశ్య సంఘం నాయకులు కోరారు. గురువారం పట్టణంలోని సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్, ఆర్యవైశ్య టిడిపి నాయకులు బైసాని రాజు, రంజిత్, రజనీ, డాక్టర్ జగన్, వెంకటరావు, రంగా, కిషోర్, హరి, శీను తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన ఎర్ర గుంట్లపల్లి బత్తుల రమేష్‌రెడ్డి


చంద్రబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన బత్తుల రమేష్‌రెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః**
ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా గురువారం టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడిని ప్యాపిలి మండలం, ఎర్రగుంట్లపల్లె గ్రామానికి చెందిన బత్తుల రమేష్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీలోకి నూతనంగా చేరారని, పార్టీ కోసం కృషి చేస్తాడని కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి చంద్రబాబుకు చెప్పారు. అనంతరం చంద్రబాబు పార్టీ కోసం పాటుపడాలని సూచించినట్లు బత్తుల రమేష్‌రెడ్డి పేర్కొన్నారు.

## కోట్ల గెలుపే మన లక్ష్యం ... టిడిపి నాయకులు


వార్డులో ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః**
డోన్ నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి గెలుపే మన లక్ష్యమని టిడిపి నాయకులు గద్దం అంకిరెడ్డి, గండికోట పెద్దరామాంజినేయులు, నడిగడ్డ నాగేంద్రులు అన్నారు. గురువారం పట్టణంలోని 1వ వార్డు నందు సైకిల్ గుర్తుపై ఓటు వేసి కోట్లను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కిరెడ్డి రామిరెడ్డి, కమతం ప్రతాప్‌రెడ్డి, లక్ష్మిరంగారెడ్డి, జక్కిరెడ్డి గోపాల్‌రెడ్డి,సంజాముల వెంకటరాముడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతిరాంలో బిటెక్ విద్యార్థులకు అవగాహన సదస్సు

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్**
:నంద్యాల శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో ఫౌండేషన్ ఆఫ్ ఫ్రంట్ అభివృద్ధిపై ఒకవారం సర్టిఫికెట్ కార్యక్రమాన్ని బిటెక్ విద్యార్థులకు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం తెలిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత పరిస్థితులలో కోడింగ్, మేథమేటిక్స్, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై పట్టు సాధించినప్పుడే మంచి కంపెనీలో ఉద్యోగం పొందవచ్చని తెలిపారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రిసోర్స్ పర్సన్ ఓబులపతి మాట్లాడుతూ విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకుని ఫౌండేషన్ ఆఫ్ ఫ్రంట్ అభివృద్ధిపై పట్టు సాధించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఓడి డాక్టర్ శేషయ్య, సమన్వయకర్త రాజశేఖర్ పాల్గొన్నారు.


శాంతిరాంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల అధ్యాపకులు

## టీడీపీ గూటికి చేరిన రాఘవరాజుపల్లె వాసులు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**
బనగానపల్లె పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డికి మద్దతుగా సంజామల మండలం , కాణాల గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, సిద్ధి దస్తగిరి రెడ్డి, హుసేన్ రెడ్డి, మద్దూరు వీర శేఖర్ రెడ్డి, సాగర్‌బాబు, పెద్దరాముడు, ఘనమద్దిలేటి, పెద్దయ్య, నొస్సం శివ, కలుగొట్ల హుసేని, పసుపల నాగమయ్య, గుళ్లదుర్తి శ్రీనివాసులు, చెన్నంపల్లె లక్ష్మయ్య, తదితర 60 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వారికి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి సముచితస్థానం కల్పిస్తామని అన్నారు.

## ఫోటోగ్రాఫర్‌పై ఏఆర్ కాన్సి టేబుల్ తుపాకితో దాడి

★ గాయపడిన ఫోటోగ్రాఫర్..పరారీలో కాన్సిటేబుల్

★ కేసు నమోదు చేసిన ఎస్ఐ



గాయపడిన ఫోటోగ్రాఫర్ దేవేంద్ర

**హొళగుంద,మేజర్‌న్యూస్ః**
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఫ్లేయింగ్ స్కాడ్ అధికారులు వాహనాల తనిఖీ చేస్తున్న సమయంలో ఫోటోగ్రాఫర్‌పై ఏఆర్ కాన్సిటేబుల్ తన తుపాకితో దాడి చేసిన ఘటన బుధవారం రాత్రి హొళగుందలో జరిగింది.స్థానిక వాల్మీకి సర్కిల్ వద్ద ఫ్లేయింగ్ స్కాడ్ అధికారి జయరామ్‌తో పాటు సిబ్బంది వాహనాలను తనిఖీ చేస్తుండగా దినసరి కూలీ ఆలూరు మండలం మొలగవల్లి గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ దేవేంద్ర అక్కడే ఉన్న ఓ వృద్ధురాలిని సంప్రదించగా ఎల్లార్తికి పోవాలని చెప్పడంతో వచ్చిన ఆటోలో వృద్ధురాలిని ఎక్కించి పంపినందుకు నా డ్యూటీని నీవు ఎలా చేస్తావంటూ తప్పతాగిన ఏఆర్ కాన్సిటేబుల్ రూప్లానాయక్ ఫోటోగ్రాఫర్‌తో గొడవ పడ్డాడు.నాన దుర్భాషలాడాడు.తాగిన మైకంలో ఏమి చేస్తున్నాడో తెలియక తన తుపాకిని లోడ్ చేసి నిన్ను చంపేస్తానంటూ ఫోటోగ్రాఫర్‌పై గురి పెట్టడంతో అధికారి జయరామ్ అడ్డు పడ్డారు.తుపాకిని తిప్పి ఫోటోగ్రాఫర్‌పై దాడికి పాల్పడ్డాడు.ఫోటోగ్రాఫర్ తలపై బలంగా కొట్టడంతో రక్త మరకలతో ఉన్న ఫోటోగ్రాఫర్‌ను చికిత్స నిమిత్తం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు.ప్రాథమిక చికిత్సను చేసి మెరుగైన చికిత్స కోసం ఆదోని ఆస్పత్రికి తరలించారు.ఫోటోగ్రాఫర్ దేవేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ పెద్దయ్యనాయుడు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఫోటోగ్రాఫర్‌ను దాడి చేసి ఏఆర్ కాన్సిటేబుల్ విధుల్లో లేకుండా పరారీలో ఉన్నారు.జరిగిన విషయంపై అధికారి జయరామ్ ఆర్ఒ రామునాయక్‌కు ఫిర్యాదు చేశారు.

## పెద్దహ్యాటలో వడదెబ్బతో వ్యక్తి మృతి



సుంకయ్య (ఫైల్ ఫోటో)

**హొళగుంద,మేజర్‌న్యూస్ః**
హొళగుంద మండలం చిన్నహ్యాట గ్రామ పంచాయితీ పరధిలోని మజర గ్రామమైన పెద్దహ్యాటలో వడదెబ్బకు బోయ కట్టే సుంకయ్య(45) అనే వ్యక్తి బుధవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.మండుతున్న ఎండల వేడికి తట్టుకులోక సోమసిల్లి పడిన వ్యక్తి లోబీపీకి గురి కావడంతో మృతి చెందాడన్నారు.మృత్యునికి భార్యా ఈరమ్మ,పిల్లలు తిరుమల,లోకేశ్,సుజాత ఉన్నారు. వడదెబ్బ కారణంగా ఆకాల మరణం చెందిన సుంకయ్య కుటుంభాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు, బంధువర్గాలు కోరుతున్నారు.

## మల్లన్న సేవలో నంద్యాల జిల్లా ఎలక్షన్ అబ్జర్వర్

**శ్రీశైలం,మేజర్ న్యూస్:**
శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను నంద్యాల జిల్లా ఎలక్షన్ అబ్జర్వర్ దినేష్ కుమార్ గురువారం దర్శించుకున్నారు. ఆలయ రాజగోపురం వద్ద ఈవో పెద్దిరాజు, అధికారులు,అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. శ్రీస్వామి అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనలు వల్లించగా ఈవో శేషవస్త్రం,లడ్డూ ప్రసాదాలు,చిత్రపటంతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ గుర్రప్ప, దేవస్థానం ఏఈఓ మోహన్ ఉన్నారు.



# ప్రతి ఇంటికి కేంద్ర ప్రభుత్వం పథకాలు

- ఎన్‌డిఏ భాగస్వామ్య అభ్యర్థుల గెలుపు కోసం బీజేపీ ఇంటింటి ప్రచారం
- ముచ్చటగా మూడోసారి మోడిని గెలిపించుకుందాం
- నంద్యాల జిల్లా బీజేపీ కో ఆర్డినేటర్ అభిరుచి మధు



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలను అందిస్తుందని నంద్యాల జిల్లా బీజేపీ కో ఆర్డినేటర్ అభిరుచి మధు అన్నారు. ముచ్చటగా మూడవసారి ప్రధాని మోడిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఎన్‌డిఏ కూటమి తెలుగుదేశం , జనసేన , భారతీయ జనతా పార్టీల అభ్యర్థుల విజయం కోసం గురువారం బీజేపీ ఇంటింటి ప్రచారం నిర్వహించింది.

శ్రీ మహానందీశ్వర స్వామి దేవాలయం, కోటా, ఆత్మకూరు బస్టాండ్, జగజ్జననీ నగర్, నడిగడ్డ ప్రాంతాల్లో బీజేపీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. 10 సంవత్సరాల్లో బీజేపీ దేశ, రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పథకాలను ప్రతి గడప గడపకు వెళ్లి వివరించారు. అభిరుచి మధు మాట్లాడుతూ నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలు బీజేపీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులు అవుతున్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోడిని ముచ్చటగా మూడోసారి ప్రధానిగా చేసుకునేందుకు ప్రజలు ఉత్సాహంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కశెట్టి కృష్ణమూర్తి, స్వాతి, కృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, మధనగోపాల్, కిరణ్, ఉపేంద్ర, లక్ష్మిరెడ్డి, చల్లా మధు, వాసు, తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల కోసం మండుటెండలో వృద్ధుల పాట్లు

★ బ్యాంక్‌ల వద్ద పడిగాపులు..అవస్థలు పడుతున్న వృద్ధులు



ఆరికేరతాండకు చెందిన రామునాయకు అవస్థ దృశ్యం

**హొళగుంద,మేజర్‌న్యూస్ః**
ఫింఛన్ల కోసం వృద్ధులు,వితంతులు మండుటెండలో నానా అవస్థలు ఇబ్బందులు పడుతున్నారు.అధికారులు ఫింఛన్లను బ్యాంకులో జమ చేశామని చెప్పడంతో ఆధార్ కార్డు,భ్యాంక్ అకౌంట్ పాస్‌బుక్‌లను తీసుకుని మండుటెండలో బ్యాంక్‌ల వద్దకు వెళ్లి బ్యాంక్ అధికారులను సంప్రదిస్తున్నారు.ఫింఛన్‌దారులు ఇకే సారీ బ్యాంక్‌కు రావడంతో ఫింఛన్‌దారులతో బ్యాంక్ కిక్కరించింది.ఖాతలో డబ్బులు పడలేదని చెప్పడంతో వృద్ధులు కార్యాలయాలకు వెళ్లి అధికారులను సంప్రదిస్తున్నారు. వికలాంగులకు మాత్రం ఇండ్ల వద్ద ఫించన్ ఇవ్వడంతో తమకు కూడా అదే మాదిరిగా ఇవ్వాలని వృద్ధులు,వితంతువు కోరుతున్నారు.ఆదేవిధంగా ఆలూరు మండలం ఆరికెరతాండకు చెందిన రామునాయక్ ఫించన్ కోసం ఎండల్లో అవస్థ పడి బ్యాంక్‌కు వెళ్ళాడు.ఇలా ఫించన్లు కోసం నానా తంటాలు,అవస్థపడే పరిస్థితి వృద్ధులకు ఏర్పడింది.



హొళగుంద ఎస్‌బిఐ భ్యాంక్ ముందు వృద్ధులు ఇబ్బందులు

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు



జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీనివాసులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**
పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని పకడ్బందీ ఏర్పాటు పూర్తి చేసుకుంటున్నామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీనివాసులు వెల్లడించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో ఎన్నికల నిర్వహణ, సిజర్ మేనేజ్‌మెంట్, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై మీడియా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని పకడ్బందీ ఏర్పాట్లు చేసుకుంటున్నామన్నారు.

నామినేషన్ల ప్రక్రియ, పరిశీలన ముగిసిన అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తింపు గుర్తులు ఇవ్వడం జరిగిందన్నారు. నంద్యాల పార్లమెంట్‌లో 31 అభ్యర్థులు, జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలలో 16మంది కన్నా ఎక్కువ మంది అభ్యర్థులు పోటీ చేస్తున్న నేపథ్యంలో అన్ని పోలింగ్ బూతులలో రెండు బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ ప్రచారాలకు సంబంధించి 1615 అనుమతులకు గాను 1228 అనుమతులు చేశామన్నారు. 108 అనుమతులను వివిధ కారణాల వల్ల తిరస్కరించామన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి అత్యవసర సర్వీసులకు చెందిన 17వేల మంది సిబ్బంది నుంచి ఫారం-12డి దరఖాస్తుల స్వీకరించామని ఇందుకు సంబంధించి అన్ని అసెంబ్లీ నియోజకవర్గంలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 5,6,7 తేదీలలో ఆళ్ళగడ్డలో వైపీపీఎం ప్రభుత్వ హైస్కూల్, నంద్యాలలో ఎస్‌విసీపీ ప్రభుత్వ జూనియర్ కళాశాల, బనగానపల్లెలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, నందికొట్కూరులో జడ్పీహెచ్‌ఎస్ బాలికల హైస్కూల్, డోన్‌లో జడ్పీహెచ్‌ఎస్ బాలికల హైస్కూల్‌లలో పోస్టల్ బ్యాలెట్‌ల కోసం ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సి.విజిల్ యాప్ ద్వారా వచ్చిన 225 ఫిర్యాదులన్నింటినీ పరిష్కరించామన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నప్పటి నుంచి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా నగదు, లిక్కర్ ఇతర విలువైన ఇతర వస్తువులను వెరసి మొత్తం రూ.7.32కోట్లు సీజ్ చేయడం జరిగిందన్నారు. సాధారణ ప్రజలు ఇబ్బంది పడకుండా రూ.10లక్షల కన్నా తక్కువ ఉన్న 57మంది వివరాలు జిల్లా గ్రీవెన్స్ కమిటీకి వచ్చాయని వీటిని 24గంటల్లోగా విచారించి సంబంధిత వ్యక్తులకు అందజేస్తామన్నారు. జిల్లాకు అదనపు బ్యాలెట్ యూనిట్లు వచ్చాయని శుక్రవారం నుంచి కమిషన్ ఆఫ్ ఈవీఎంఎస్ పూర్తి చేసి సంబంధిత నియోజకవర్గాలకు చేరవేస్తామని కలెక్టర్ వివరించారు.

# బ్యాంకు లావాదేవీలపై నివేదికలు ఇవ్వండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బ్యాంక్ లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిరోజు నివేదికలు అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు అన్ని బ్యాంకుల రీజనల్ మేనేజర్లను సూచించారు. గురువారం ఆయన చాంబర్‌లో బ్యాంక్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ , అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అనుమానస్పద బ్యాంక్ లావాదేవీలపై నిరంతరం పర్యవేక్షిస్తూ సంబంధిత డేటాను ప్రతిరోజు లీడ్ జిల్లా మేనేజర్ ద్వారా నివేదికలు అందజేయాలని రీజనల్ బ్యాంక్ మేనేజర్లకు సూచించారు. ఒకరి కన్నా ఎక్కువ రూ. 2వేలు లావాదేవీలు జరిపితే సంబంధిత వివరాలు డేటాను ఇవ్వాలన్నారు. ఒక వ్యక్తి ఖాతా నుంచి లెక్కకు మించి మరొక వ్యక్తుల ఖాతాలోకి జమ అయితే సంబంధిత వివరాలు నివేదికలను ఇవ్వాలని సూచించారు. రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు బ్యాంకుల ద్వారా డబ్బు బదిలీపై డేటాలు నిత్యం సమర్పించాలని బ్యాంకర్లను సూచించారు. అన్ని బ్యాంకుల రీజనల్ మేనేజర్లు పాల్గొన్నారు.



బ్యాంకు అధికారులతో సమావేశమైన జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు

# ప్రజల మనిషి మన జగనన్న




ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

సంక్షేమ పథకాలు అందించిన ఘనత సిఎం జగనన్నదే...
కీశే. చెరుకులపాడు నారాయణరెడ్డి ఆశయాలే మాకు ముఖ్యం
వైకాపా హయాంలోనే పార్టీలకు అతీతంగా సమన్యాయం
పత్తికొండ నియోజకవర్గంలో వైకాపా జెండాను ఎగురవేసి
జగనన్నకు బహుమతిగా ఇద్దాం
పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః**
కులం చూడం, మతం చూడం అంటూ, అన్ని పార్టీలకు, అన్ని వర్గాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఒక్క జగనన్నకే దక్కిందని పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. ఐదేళ్ళ పాలనలో సిఎం జగన్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీ అందించాలని కంగాటి శ్రీదేవమ్మ ప్రజలను కోరారు. గురువారం మండల పరిధిలోని అల్లుగుండు, సూదేపల్లి, బోగులు, చెర్లకొత్తూరు, గోవర్ధనగిరి గ్రామాలలో రాష్ట్ర వైకాపా ప్రధాన కార్యదర్శి కె.ప్రదీప్‌కుమార్‌రెడ్డి, వైకాపా యువనాయకుడు కంగాటి రామ్మోహన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2019లో వైయస్ఆర్‌పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక కరోనా సమయంలో ధైర్యంగా జగనన్న వాలంటరీ వ్యవస్థ ద్వారా అవ్వతాతలకు, వికలాంగులకు, వితంతువులకు నేరుగా వారి ఇళ్ళ వద్దకే వెళ్ళి పించన్‌లను పంపిణీ చేయడం జరిగిందని గుర్తుచేశారు. ఆ కరోనా వంటి సమయంలో పచ్చ నాయకులు ఎక్కడున్నారో ప్రజలకు తెలుసన్నారు.

కులం చూడలే, మతం చూడలే నీవు ఏ పార్టీ అని అస్సలు చూడలే అందరికీ సమానంగా రైతుభరోసా, అమ్మఒడి అంటూ సంక్షేమ పథకాలన్నీ అందంచిన ఘనత జగనన్నదేనన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో పించన్‌ల కోసం అర్జీలు పెట్టుకుంటే జన్మభూమి కమిటీల ద్వారా వాళ్ళు ఫలానా పార్టీ వారు తీసివేయండని అధికారులకు చెప్పడం జరిగిందన్నారు. జగనన్న ప్రభుత్వంలో నవరత్నాల పథకాలతో అర్హులైన ప్రతి ఒక్కరికి మేనిఫెస్టోలో ఇచ్చిన దానికంటే ఎక్కువగానే అమలు చేయడం జరిగిందన్నారు. నాడు-నేడుతో పాఠశాలలు రూపురేఖలు మారాయని, పేదలకు ఇళ్ళ స్థలాలు, వైయస్ఆర్ చేయూత, జగనన్న తోడు, పక్కా ఇళ్ళ నిర్మాణాలు, సిసి రోడ్లు, సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, హెల్త్ కేంద్రాలు తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. పత్తికొండ అడ్డా కంగాటి శ్రీదేవమ్మ అడ్డా, నేను నాయకురాలిని కాను మీ సేవకురాలినన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చే టిడిపి నాయకులు కావాలో, కష్టాల్లో కూడా తోడుండే జగనన్న కావాలో ఆలోచించి ఓటేయాలని ప్రజలను కోరారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మరోసారి జగనన్న ముఖ్యమంత్రి కావాలని, పత్తికొండకు ఎమ్మెల్యేగా తనకు, ఎంపిగా బివై.రామయ్యకు ఈనెల 13వ తేదిన జరిగే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

అదేవిధంగా గ్రామంలో రజకులకు బోరు వేశామని, దోబిగాట్లు ఏర్పాటు చేయాలని, అలాగే మంచినీటి వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటు చేయించాలని గ్రామ వైకాపా నాయకుడు శ్రీరామ్‌రెడ్డి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ దృష్టికి తీసుకొచ్చారు. అందుకు ఆమె స్పందిస్తూ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం అయిన వెంటనే నిధులు మంజూరు చేయిస్తానని గ్రామ ప్రజలకు భరోసానిచ్చారు. ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ సూదేపల్లె గ్రామానికి చేరుకోగానే సూదేపల్లె గ్రామ వైకాపా నాయకులు శరభారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, గ్రామ సర్పంచ్ బాలకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని హారతులు, పూలమాలలతో, పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుంకన్న, అల్లుగుండు గ్రామ సర్పంచ్ లక్ష్మిదేవి, సూదేపల్లె సర్పంచ్ బాలకృష్ణ, గోవర్ధనగిరి సర్పంచ్ ఎల్లరాముడు, ఎంపిటిసిలు, మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి, సచివాలయ, గృహసారథుల కన్వీనర్ దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి, మండల వైకాపా నాయకులు కొత్తురు వెంకటేశ్వరరెడ్డి, నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి, పట్టణ వైకాపా కన్వీనర్ వెంకట్‌నాయుడు, పత్తికొండ మార్కెట్‌యార్డు డైరెక్టర్ గట్టు ఆరీఫ్, కోఆప్షన్ మెంబర్ మాలిక్‌భాష, పుల్లగుమ్మి నాగార్జునరెడ్డి, మందుల షాపు శ్రీనివాసులు, రాధాకృష్ణారెడ్డి, నర్సాపురం కృష్ణారెడ్డి, నర్సింగ్ కృష్ణారెడ్డి, బింగిదొడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, లింగం రామయ్య, సూదేపల్లి వెంకటేశ్వరరెడ్డి, రమణారెడ్డి, బోగోలు వెంకటరామిరెడ్డి, కమలాకర్, సీతరామయ్య, శేఖర్, గోవర్ధనగిరి జయరాముడు, రంగన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈరన్నస్వామి వారి దేవస్థానానికి వెండి వస్తువులు విరాళం

**కౌతాళం, మేజర్‌న్యూస్:**
మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి దేవస్థానానికి కర్ణాటకలోని రాయచూరు వాస్తవ్యులు ఆదెప్ప (సన్నాఫ్ తిమ్మారెడ్డి) గురువారం 750 గ్రాముల వెండి వస్తువులను దేవస్థాన అధికారులకు విరాళంగా అందించారు.

భక్తులకు స్వామివారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడతూ స్వామివారి దేవస్థానానికి వెండి వస్తువులను అందించాలని మొక్కుకోవడం జరిగిందన్నారు.

ఇందులో భాగంగా అందించామని చెప్పారు. మున్ముందు కూడా స్వామివారి ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.

# అధికారులు ఎన్నికల కోడ్ మరిచారా...

## - అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నారా...

## - వైసీపీ మండల కన్వీనర్ సొంత గ్రామంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన




ఈద్గా ప్రారంభోత్సవంలో సీఎం జగన్, సర్పంచ్ ఫోటోలు దర్శనమిస్తున్న దృశ్యం

**ఆస్పరి, మేజర్ న్యూస్**
: రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలు చేసి 40 రోజులైనా అధికారులు ఎన్నికల కోడ్ అమలు చేయడంతో అధికార పార్టీకి తొత్తులుగా మారి వత్తాసు పలుకుతున్నారేమోనని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. వైసీపీ మండల కన్వీనర్ సొంత గ్రామంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ప్రభుత్వ అధికారులు ఎన్నికల కోడ్ అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలుస్తోంది. ఆస్పరి మండల బిల్లేకల్లు గ్రామంలో ఈద్గా వద్ద గ్రామ పంచాయతీ నిధులతో నిర్మించిన ఈద్గాకు సీఎం జగన్, సర్పంచు ఫోటోలు ఉన్నాయి. ఎన్నికల అధికారులు ఏం చూశారా, కళ్లు మూసుకున్నారా గ్రామస్తులు, ప్రతిపక్ష నాయకులు అధికారులపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిత్యం మండల అధికారులు ఆస్పరి - కర్నూలుకెళ్లే అధికారులకు ఈద్గా వద్ద సీఎం, సర్పంచు ఫోటోలు కనపడుతున్నా అధికారులు కళ్లకు గంతలు కట్టుకున్నారేమోనని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎన్నికల కోడ్ పకడ్బందీగా నిర్వహించాలని ప్రజలు, గ్రామస్తులు కోరుతున్నారు.

# భారీ చేరికలతో తెలుగుదేశం పార్టిలో జోష్

## - కాతా రమేష్‌రెడ్డి అధ్వర్యంలో తెదేపాలో చేరిక



టీడీపీలో చేరుతున్న వైసీపీ నాయకులు

మిద్తూరు, మేజర్‌న్యూస్ : మిద్తూరు మండల పరిధిలోని భైరాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టిలోకి చేరికలతో మండలంలోఊపు అందుకుంది. రోజు రోజుకు తెలుగుదేశం పార్టిలో వలసల పర్వం జోరందుకునడంతో పార్టిలో జోష్ నెలకొనింది. గురువారం భైరాపురం గ్రామంలో వైసీపీ నాయకులు నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి, నందికోడ్కూరు నియోజకవర్గ అభ్యర్థి గిత్తా జయసూర్య ఆధ్వర్యంలో పార్టి పరిశీలకుడు శ్రీకాంత్‌రెడ్డి సమక్షంలో మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్, ముల్ల చాకర్‌వలి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టిలో నగిరి రాజేశ్వరరెడ్డి,బోయశ్రీను, లక్ష్మన్న, జయరాముడు, చెన్నరాయుడు, ముల్ల అల్లీబాషా, కురువ శంకర్, బోయ మద్దిలేటి, శివరాం, శివ, బోయశివ, బోయ మద్దిలేటి, రమణయ్య, మధు,మద్ది, తదితరులు దాదాపుగా 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టిలో చేరారు. వారికి పార్టి కండువా కప్పి మాండ్ర శివానందరెడ్డి సాదరంగా ఆహ్వానించారు. వారు పార్టికి పూర్వ వైభవం తెస్తారని హామి ఇచ్చారు. అనంతరం మాండ్ర శివానందరెడ్డి, జలకనూరు, రోళ్ళపాడు, తలముడిపి గ్రామాలలో మాండ్ర శివానందరెడ్డి అధ్యక్షతన గుండం రమణారెడ్డి, నాగేశ్వరరెడ్డి, వంగాల శివరాంరెడ్డి, మరియు మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, మొహిద్దిన్, ఆధ్వర్యంలో రోడ్‌షో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ రోజు రోజుకు తెలుగుదేశం పార్టిలో చేరికలతో పాటు గతంలో చేసిన అభివృద్ధిని చూసి టీడీపీమ్యానిఫెస్టోలోచేసిన చంద్రబాబు నాయుడు చేసిన హామీలను చూసి ఓటు వేయాలని ఎంపీ అభ్యర్థి అయిన బైరెడ్డి శబరమ్మకు, నందికోట్కూరు నియోజకవర్గపు తెలుగుదేశం అభ్యర్థి అయిన గిత్తా జయసూర్యకు ఒక్క అవకాశం ఇవ్వండని యువతకు నిరుద్యోగభృతి, ఉద్యోగాలు ఇప్పిస్తామని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి టైటిల్ లీడ్ ఆక్టును గతంలో జీవో మంజూరు చేశాడని ఈ నెల 25వ తేది జీవోను ఏర్పరచి రైతుల భూములను లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నాడని చంద్రబాబు అధికారంలోకి వస్తే భూ హక్కు రక్షణ చట్టాన్ని రద్దు చేస్తాడని హామీ ఇచ్చారు. అంతేకాకుండా టీడీపీ మ్యానిఫెస్టోలో సూపర్‌సిక్స్ పథకాలను అమలు పరుస్తారని మాండ్రశివానందరెడ్డి అన్నారు. అంతేకాకుండా మిద్తూరు మండలంలోని కాజీపేట గ్రామంలో టీడీపీ మాజీ మండల కన్వీనర్ వెంకటేశ్వరరెడ్డి మాండ్ర లింగారెడ్డి సమక్షంలో ఇంటింటికి తిరుగుతూ సూపర్‌సిక్స్ పథకాలను వివరించి 13వ తేది జరుగనున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు గమనించి మీ అమూల్యమైన ఓటును తెలుగుదేశం పార్టి అభ్యర్థులైన ఎంపీ బైరెడ్డి శబరమ్మను, ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్యను గెలిపించాలని మాండ్ర లింగారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కాతా విష్ణువర్ధన్‌రెడ్డి, ఆదికుమార్ నాయుడు, రంగారెడ్డి, ఎల్లారెడ్డి, కైపా శ్రీనివాస్‌రెడ్డి, తదితర టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



ఆలయ అధికారులకు 750 గ్రాముల వెండి వస్తువులు అందజేస్తున్న భక్తులు

# 50బాక్సుల కర్ణాటక మద్యం స్వాధీనం – నలుగురు అరెస్టు

– మద్యం విక్రయదారులపై కఠిన నిఘా ఉంచుతాం – డిఎస్పీ



కర్ణాటక మద్యం బాక్సులను చూపుతున్న డిఎస్పీ

**ఆదోని, మేజర్ న్యూస్ :**

మద్యం విక్రయదారులపై కఠిన నిఘా ఉంచుతామని డిఎస్పీ శివనారాయణ స్వామి పేర్కొన్నారు. గురువారం ఇస్వీ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు విలేకరుల సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ, అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న ఆదోని వాసులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 50 బాక్సుల కర్ణాటక మద్యంను స్వాధీనం చేసుకున్నామన్నారు. రూరల్ సిఐ నీరంజన్‌రెడ్డి, ఇస్వీ ఎస్. శ్రీనివాసులు సిబ్బందితో కలిసి వారిని అదుపులో తీసుకొని వారి వద్ద నుండి రూ.2లక్షల విలువ చేసే 50బాక్సులతోపాటు నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో చెక్‌పోస్టుల వద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు.

# టీడీపీలో చేరిన మాజీ కో ఆప్షన్ మెంబర్



మాండ్ర జయసూర్య సమక్షంలో
టీడీపీలో చేరిన మాజీ కో ఆప్షన్ సభ్యుడు మహబూబ్ బాష

**–జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్:**

మండల పరిధిలోని తాటిపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మాజీ కో ఆప్షన్ మెంబర్ మహబూబ్ బాష, నంద్యాల టీడీపీ పార్లమెంట్ ఇంచార్జి శివానంద రెడ్డి, నందికొట్కూరు టీడీపీ ఉమ్మడి అభ్యర్థి గిత్తా జయసూర్య సమక్షంలో తాటిపాడు గ్రామ టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనకు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానంద రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మహబూబ్ బాష ఆధ్వర్యంలో దాదాపు 60 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబ్ బాష మాట్లాడుతూ చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరమని అందుకే తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఆయనను తెలుగుదేశం పార్టీలో చేర్పించడానికి ఆయనతో పాటు గోనె సాహెబ్, ప్రభాకర్ రెడ్డి, రంగారెడ్డి, రామచంద్రా రెడ్డి, వీరారెడ్డి, రామకృష్ణా రెడ్డి, అంబిరెడ్డి, కృష్ణారెడ్డిలు కలిసి తెలుగుదేశం పార్టీలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో ఇదురు బాష, ఖాసీం సాహెబ్, పకీర్ బాష, బుజ్జి, సత్తార్, నన్నేబాష, దాదామియా, జాకీర్, దేవన్న, జగదీష్, ముత్తు, తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం 40వ వార్షికోత్సవం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:**

శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయం దేవాలయం 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ముందుగా ఆర్యవైశ్యుల మహిళా మెయిన్ బజార్ నుండి అమ్మవారి చిత్రపటం, పూజా ద్రవ్యాలతో వాసవి కన్య కారమేశ్వరి ఆలయం వరకు భక్తి భావంతో ఊరేగింపు నిర్వహించి అనంతరం అమ్మవారికి సమర్పించారు.ఈ ర్యాలీలో వాసవి మహిళా మండలి గౌరవ అధ్యక్షు లు కొత్త ఆదిలక్ష్మి,అధ్యక్షురాలు సౌజన్య,సెక్రెటరీ, ట్రెజరర్,మహిళా మండలి సభ్యులు,అలాగే వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ అధ్యక్షులు కొత్త వెంకటేశ్వరావు, ఆలయ సెక్రెటరీ చల్లా కిషోర్,కల్వ వెంకటేశ్వర్లు,సోమిశెట్టి మల్లికార్జున గెల్లి వెంకటేశ్వర్లు,సత్యనారాయణ, కె.వి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కోట్లను గెలిపించండి : మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ



కోట్ల సుజాతమ్మకు
ఘనంగా స్వాగతం పలుకుతున్న జనసేన నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్‌:**

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ప్రజలను కోరారు. గురువారం మండల పరిధిలోని ఉడుములపాడు గ్రామంతో పాటు డోన్ పట్టణంలోని 26, 27వ వార్డులలో కోట్ల సుజాతమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే టిడిపికి ఓటు వేయాలని కోరారు. వైకాపా ప్రభుత్వంలో గ్రామాలు పూర్తిగా అభివృద్ధిలో వెనుకబడ్డాయని టిడిపి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటికి చేరవేస్తామని హామిచ్చారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ప్రతి నెల రూ.1500లు, ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, ఇంటిలో చదువుకునే పిల్లలందరికీ ఏడాదికి రూ.15వేలు, రైతులకు ఏడాదికి రూ.20వేలు, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3వేలు అందించి ఆదుకుంటామన్నారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పట్టణాన్ని అభివృద్ధి చేశాడే తప్పా గ్రామాల వైపు కన్నెత్తి చూడలేదని, గ్రామాలలో ఎక్కడికక్కడ సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. మంచినీటి సమస్య, రోడ్లు, డ్రైనేజి కాల్వలు చూస్తుంటే ఆశ్చర్యానికి గురైయ్యానన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితే రాష్ట్రం బాగుంటుందని, ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి 2019లో రాష్ట్ర ప్రజలకు మాయమాటలు చెప్పి ఒక్కఛాన్స్ ఇవ్వండి రాష్ట్రాన్ని బాగుచేస్తానని ప్రజలను నమ్మబలినందుకే ఓట్లు వేశారని, ఇప్పుడు జరుగుతున్న అరాచకాలు, దోపిడీలు రాష్ట్ర ప్రజలకు తెలుస్తున్నాయని ఆరోపించారు. నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రతిఒక్క లబ్దిదారుడికి ఉండటానికి ఇళ్లు, స్థలాలు కేటాయించిన సంగతి మరచిపోకూడదన్నారు. కోట్ల, కేఈ కుటుంబాలు చేసిన అభివృద్ధి ఎప్పటికీ ప్రజలు మరువరని ఆమె గుర్తుచేశారు. మంత్రి బుగ్గన అభివృద్ధి చేశానని చెబుతున్నాడే తప్పా ఎక్కడ అభివృద్ధి చేశారో ప్రజలకు చెప్పాలన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే అభివృద్ధితోపాటు సంక్షేమం అందిస్తామని పేర్కొన్నారు.

**ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి కేఈ.ప్రభాకర్**

నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేఈ.ప్రభాకర్ ఉమ్మడి అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మతో కలిసి ఉడుములపాడు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేఈ.ప్రభాకర్ మాట్లాడుతూ బాబు వస్తే రాష్ట్రం బాగుపడుతుందని, నిరుద్యోగ యువతీయువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పాలన అంతమొందించేందుకు ప్రజలు సిద్దంగా ఉండాలన్నారు. కోట్లను అత్యధిక మెజార్టీతో గెలిపించి డోన్ ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని ఇంటికి పంపించేందుకు సిద్దంగా ఉండాలన్నారు. అదేవిధంగా ఉడుములపాడు జనసేన నాయకులు ఉప్పరి రాంబాబు ఆధ్వర్యంలో జనసేన నాయకులు, అభిమానులతో కోట్ల సుజాతమ్మకు ఘనంగా స్వాగతం పలికి, పట్టణంలోని జనసేన కార్యాలయంలో పూలమాలలతో సత్కరించి, కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిని జనసేన తరపున అధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉడుములపాడు గ్రామ సర్పంచ్ ఉప్పరి రాధమ్మ, జనసేన నాయకులు ఆలా మోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, టిడిపి నాయకులు, మాజీ ఎంపిపి శేషఫణిగౌడ్, వెంకటనారాయణగౌడ్, వెంకటనాయునిపల్లె శీను, మాజీ సర్పంచ్ ఆదినారాయణ, జనసేన నాయకులు బాలరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:**

లోక కళ్యాణం కోసం శ్రీశైల దేవస్థానం ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం కింద వేంచేబు చేసి ఉన్న శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి గురువారం విశేష పూజలు నిర్వహించారు.ప్రతి గురువారం దేవస్థానం సేవగా( సర్కారీ సేవగా)ఈ కైంకర్యం జరిపిస్తారు.ఈ పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజలు జరిపించి ఆ తరువాత దత్తాత్రేయ స్వామి వారికి పంచామృతాభిషేకం,విశేష పూజలను జరిపించారు. లోకోద్ధరణ కోసమై బ్రహ్మ,విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపంలో దత్తాత్రేయునిగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు.ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం కింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి.అందుకే ఈవృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయ స్వామి వారు కలియుగంలో గోదావరి తీరాన పిఠాపురంలో శ్రీపాద వల్లభునిగా జన్మించారు.వీరు ఒకసారి శ్రీశైల క్షేత్రం లోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురు చరిత్రలో చెప్పబడుతోంది.కాగా శ్రీ పాద వల్లభుడు తన శిష్యులకు తీర్థక్షేత్ర మహిమ విశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలంను పలుసార్లు ప్రస్తావించారు.వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైల మల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురు చరిత్రలో చెప్పబడుతుంది. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తన శిష్యులు చూస్తుండగానే అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని కృష్ణానదిలో ప్రవేశించి కొంత దూరం ఆ అరిటాకులపైనే పయాణిస్తూ అదృశ్యమైనట్లు కూడా గురు చరిత్రలో చెప్పబడుతుంది. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ అదికారులు,అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# భక్తులను అలరించిన శివపార్వతుల కల్యాణంపై హరికథ

**శ్రీశైలం,మేజర్ న్యూస్:**

శ్రీశైల దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా డి.లక్ష్మీ మహేష్, కర్నూలు వారిచే శివపార్వతుల కల్యాణంపై హరికథ కార్యక్రమం భక్తులను అలరించింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో కీబోర్డు సహకారాన్ని టి.శ్రీనివాసులు,తబలా సహకారాన్ని టి.అరుణ్ అందించారు.రెండవ కార్యక్రమములో భాగంగా శ్రీ రాఘవేంద్ర సంగీత కళాశాల, తూర్పుగోదావరి జిల్లా వారిచే భక్తి సంగీత కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం,భక్తిరంజని నిర్వహిస్తున్నారు.



# జగన్‌ను సాగనంపేందుకు జనం సిద్ధమయ్యారు : బీవీ



గోనెగండ్ల మండలం పుట్టపాశంలో మాట్లాడుతున్న టీడీపీ అభ్యర్థి బీవీ జయనాగేశ్వరరెడ్డి

**-పుట్టపాశం, అయ్యకొండ, గంజహళ్లి, ఆగ్రహారం, బైలుప్పల గ్రామంలలో బీవీ విస్తృత పర్యటన**

**-బీవీకి జననీరాజనం"**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :**
ఏపీ జనాన్ని ఐదేళ్ల పాటు పీడించిన సీఎం జగన్ను సాగనంపేందుకు జనం సిద్ధమయ్యారని ఎమ్మిగనూరు టీడీపీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మండల పరిధిలోని పు, అయ్యకొండ, గంజహళ్లి, ఆగ్రహారం, బైలుప్పల గ్రామంలలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాలలో టీడీపీ కార్యకర్తలు వేళతాళలతో బాణ సంచపేల్చుతూ స్వాగతం పలుకుతూ బారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాలలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జగన్ ప్రభుత్వంలో ప్రజలకు తీరని అన్యాయం చేశాడని ఆయన అన్నారు. ఈ ఎన్నికలలో ఓటమి భయంతో బీసీ ల రాగం పాడు తున్నాడని అన్నారు. టీడీపీ బీసీల అభివృద్ధి కోసం పాటుపడే పార్టీఅని తెలిపారు. వైసీపీ నాయకులకు ఎమ్మిగనూరులో ఓటమి భయం పట్టుకొని బీసీ పాట పాడుతున్నారని ఆయన విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వస్తే చంద్రబాబు చేసే అభివృద్ధి పనులను గురించి వివరించారు. రాష్ట్రం అవినీతి మయం అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశార దేశంలోని అన్ని రాష్ట్రల కంటే వెనక పడి పోయిందని తెలిపారు. రాష్ట్రంకు కొత్తగా పరిశ్రమలు రాక పోగ ఉన్న పరిశ్రమలు కూడా తెలంగాణ, తమిళనాడు, కర్నాకట రాష్ట్రలకు వలస పోతున్నాయ అన్నారు. రాష్ట్రంలో పాలన ఉన్నదా లేదా అనే విదంగా తయారైందని రైతులకు ఇంతవరకు ఏ లాంటి మేలు చేసే పని చేయలేదని వైసీపీ ప్రభుత్వం రైతు వ్యతిరేఖ ప్రభుత్వంగా మారిందన్నారు. ఇక ఈ ఎన్నికలలో టీడీపీని గెలిపించాలని కోరారు ఇక టిడిపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 18 దాటిన మహిళకు నెలకు 1500, నిరుద్యోగులకు నెలకు 3000 , ప్రతి గ్రామానికి తాగునీరు, రోడ్ల సమస్యలు లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నజీర్ సాహెబ్, తిరుపతయ్య నాయుడు, వెంకటేశ్వరచారి, బీటీ హనుమంతు, రఫిక్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పుట్టపాశం సభకు హాజరైన జనం

# టీడీపీ సీనియర్ నాయకుడు మృతి



షేక్ మియ్యా

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :**
మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు షేక్మయ్య(70) గుండెపోటుతో గురువారం ఉదయం మృతి చెందాడు. ఆయన టీడీపీ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో పనిచేశారు. గ్రామ సర్పంచ్ గా కూడా గ్రామానికి సేవ చేశారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని మండల టీడీపీ నాయకులు అన్నారు. ఆయన కు భార్య, కుమారులు, కూతుళ్లు ఉన్నారు.

# పిల్లిగుండ్లలో ఐదు రోజులుగా తాగునీటి ఇక్కట్లు



పిల్లిగుండ్ల నిరుపయోగంగా ఉన్న నీటి ట్యాంక్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :**
మండల పరిధిలోని పిల్లిగుండ్ల గ్రామంలో గత ఐదు రోజులుగా గ్రామానికి తాగునీరు విడుదల కావడం లేదని గ్రామస్థులు తెలిపారు. నీటిని అందించే బోర మోటర్ కాలిపోవడంతో ఈ నీటి సమస్య వచ్చినట్లు తెలిసింది. మండువేసవిలో తాగునీటి సమస్య రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికై అధికారులు స్పం దిచాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయం పై ఆర్డబ్ల్యుఎస్ ఏఈ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక నీటి ట్యాంకర్ల ద్వార నీటిని సరఫర చేసి నీటి సమస్య లేకుండా చూస్తావ దీని తెలిపారు.

# భూ హక్కుల చట్టంతో దగా చేస్తున్న ప్రభుత్వం



**-జనసేన ఇంచార్జ్ ఇరిగెల**

**-మండలంలో విస్తృత ప్రచారం**

**3. మాట్లాడుతున్న , ఇరిగేల రాంపుల్లారెడ్డి, జగద్విఖ్యాత రెడ్డి**

**చాగలమరి : మేజర్ న్యూస్**
రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన పొలాలకు సంబంధించిన భూ హక్కుల చట్టంతో రాష్ట్రంలో రైతులతోపాటు అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డిని ఎవరు విశ్వసించారని నియోజకవర్గపు జనసేన పార్టీ ఇన్చార్జి ఇరగెల రాంపుల్లారెడ్డి,యువ నాయకులుభూమా జగత్ విఖ్యాత రెడ్డి, జనసేన నాయకులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని నగల పాడు, కే పి తండా, మూడురాళ్లపల్లె, డి.వనిపెంట, కొత్తపల్లి గ్రామాలలోవారు విస్తృతంగా ప్రకటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా , ఇరిగేల రాంపుల్లారెడ్డి భూమా జగద్విఖ్యాత రెడ్డిల కు ఆయా గ్రామాల టిడిపి జనసేన బిజెపి నాయకులు భూమా అభిమానులు గజమాలతో పూలవర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. వారు మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామాల్లోని ప్రజలందరికీ కూటమి మేనిఫెస్టో గురించి వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. రాబోవు ఎన్నికల్లో నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి, ఎంపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే నియోజకవర్గ భూమా అఖిలప్రియ అభ్యర్థిల సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బిజీసంఘం జిల్లా నాయకులు బంగారు రాము యాదవ్ ,టిడిపి మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి , జనసేన నాయకులు జున్ను ప్రసాద్ రెడ్డి, చల్ల నాగరాజు యాదవ్ గుత్తి నరసింహుడు దస్తగిరి, బాల దస్తగిరి, రామ నర్సింహారెడ్డి, నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, కృష్ణ నాయక్, దాసు, గంగయ్య నాయుడు, పెద్దిశ్వర్ రెడ్డి, గోపాల్, విక్రమ్ రెడ్డి, అప్పలనాయుడు సుబ్బయ్య షాకీర్ భాష హనీష్ గుత్తి నరసింహుడు వెంకటేశ్వర రెడ్డి లక్ష్మీరెడ్డి రమణా రెడ్డి మోహన్ దస్తగిరి, బ్రహ్మం, లక్ష్మి రెడ్డి, కృష్ణారెడ్డి, లో పాల్గొన్నారు.

# నంద్యాలలో వైసీపీకి భారీ షాక్

**- చంద్ర బాబు సమక్షంలో టిడిపి లో డాక్టర్ రవి కృష్ణ**

**-నంద్యాలలో అత్యధిక ఓటు బ్యాంకు కలిగిన బలిజ సామాజిక వర్గంలో డాక్టర్ రవి కృష్ణ ప్రముఖ వ్యక్తి**

**- షాక్‌కు గురైన వైసిపి శిబిరం.**

**- స్వాగతించిన టిడిపి, జనసేన శ్రేణులు.**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:**
నంద్యాలలో బలిజ సంఘం నాయకుడిగా, స్వచ్ఛంద సేవా సంస్థలు నిర్వాహకుడిగా, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, రాజకీయాల్లో మంచి వ్యక్తిగా, వివాదరహితుడిగా అన్ని వర్గాల ప్రజలతో ఆత్మీయ అనుబంధం కలిగిన ప్రముఖ నాయకుడు, నంద్యాల బలిజ సంఘం కళ్యాణ మండపం కమిటీ ప్రధాన కార్యదర్శి,నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, కళారాధన సాంస్కృతిక సంస్థ ప్రధాన కార్యదర్శి, వివిధ క్రీడా సంఘాలకు అధ్యక్షులుగా ఉన్న కళా రత్న హంస పురస్కార గ్రహీత,నాటక ప్రయోక్త, రచయిత ఏపీ ఐఎంఏ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ గుర్రాల రవికృష్ణ గురు వారం హైదరబాద్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఆయన నివాసంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. నారా చంద్రబాబు నాయుడు పార్టీ కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు.

ఈ సందర్బంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలు, నాటక కళా రంగ సమస్యలు చంద్ర బాబు నాయుడు దృష్టి కి తీసుకురాగా, ఆయన సానుకూలంగా స్పందించి తమ ప్రభుత్వం ఏర్పడ్డాక పరిష్కరిస్తామన్నారు.తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో దివ్యాంగుల సంక్షేమానికి,కాపు సంక్షేమానికి రూపొందించిన పథకాలు, ప్రతి కుటుంబానికి 25 లక్షల ఆరోగ్య బీమా, బిపి షుగర్ రోగులకు ఉచిత మందుల పథకాలు ప్రకటించినందుకు డాక్టర్ రవి కృష్ణ చంద్ర బాబు నాయుడు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాదు, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వాక శివశంకర్ యాదవ్, నంద్యాల అసెంబ్లీ ప్రొఫెషనల్ విభాగం అధ్యక్షులు పత్తి ఉదయ్, నంద్యాల మాజీ కౌన్సిలర్ అజ్మీర్ పాల్గొన్నారు.



# ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న చింతకుంట్ల వాసు



సమావేశంలో పాల్గొనేందుకు వస్తున్న వాసు

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :**
మండలంలోని జి జంబులదిన్నె గ్రామంలో గురువారం కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ చింతకుంట్ల శ్రీనివాసరెడ్డి అలియాస్ వాసు, మండల టిడిపి కన్వీనర్ బాచ్చాపురం శేఖర్ రెడ్డి నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన టిడిపి విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, తాలుకా టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి లు పాల్గొని కార్యకర్తలను ఉత్సాహపరిచారు. తెదేపా విజయానికి కృషి చేయ్యాలన్నారు.

మేము ఫ్యాక్షనిస్టులం కాదు...

# రాజకీయ శత్రువులమే

- మంచికి మంచిగానే ఉంటాము...
- స్థాయికి మించిన మాటలు మంత్రికి తగవు : కోట్ల, కేఈ



ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న కోట్ల

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** కోట్ల, కేఈ కుటుంబాలు అంటే ఫ్యాక్షనిజాన్ని ప్రోత్సహించే వ్యక్తులని మంత్రి బుగ్గన స్థాయికి మించి మాట్లాడుతున్నారని, మేము ఫ్యాక్షనిస్టులం కాదు అని, రాజకీయంగా మాత్రమే మేము శత్రువులమని, మంచికి మంచిగానే ఉంటామని నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేఈ.ప్రభాకర్‌లు అన్నారు. గురువారం మండల పరిధిలోని కొమ్మెమర్రి, గుట్టలపల్లి, కౌలుపల్లె, బూరుగల, సీతమ్మతాండ గ్రామాలలో కోట్ల, కేఈలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సమావేశాలలో కోట్ల, కేఈలు ఫ్యాక్షనిస్టులంటూ మాట్లాడటం సరైనదికాదన్నారు. మా కుటుంబాల గురించి మాట్లాడే స్థాయి మంత్రి బుగ్గనకు లేదని, మంచిగా ఉన్న వారికి అండగా నిలిచామని, తప్పు చేసిన వారికి శిక్షపడేలా కృషి చేశామే తప్పా ఏనాడూ కూడా డోన్ నియోజకవర్గంలో ఫ్యాక్షనిజాన్ని ప్రోత్సహించలేదన్నారు. మంత్రి బుగ్గనకు ఓటమి భయంతోనే మా కుటుంబాలపై విమర్శలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకునే కుటుంబాలు మావేనన్నారు. కావున త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు సైకిల్ గుర్తుపై ఓటు వేసి మాటల మంత్రి బుగ్గనకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్, లక్కసాగరం లక్ష్మిరెడ్డి, మాజీ ఎంపిపి తొప్పెల శ్రీనివాసులు, ఆర్ఈ.రాఘవేంద్ర, మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, కెడిసిసి డైరెక్టర్ సీమ సుధాకర్‌రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు గండికోట రామసుబ్బయ్య, నాయకులు గడ్డం అంకిరెడ్డి, ఎర్రగుంట్లపల్లె బత్తుల రమేష్‌రెడ్డి, గొల్ల రామ్మోహన్‌యాదవ్, లక్ష్మినారాయణయాదవ్, చంద్రపల్లి ఆచారి, అలేబాద్ పరమేష్, మాధవరం స్వామి, కలచట్ల ప్రసాద్, పోతుదొడ్డి కృష్ణమూర్తి, ఘణమద్దయ్య, లాల్‌రెడ్డి, బీజేపి దామోదర్‌నాయుడు, కేసి.మద్దిలేటి, రజనీయాదవ్, రమేష్‌గౌడ్, బూరుగల చిన్నికృష్ణ, హేమంత్‌కుమార్‌రెడ్డి, గంగరాజు, కౌలుపల్లి శివారెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, కొమ్మెమర్రి వెంకటరాముడు, రమణగౌడ్, రాచర్ల శ్రీరాములు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఫ్యాన్ గుర్తుకు ఓటు...

# ఎమ్మిగనూరు ప్రగతికి పాటు

★ బుట్టా సాహితీ 19వ వార్డులో ముమ్మర ప్రచారం

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ఫ్యాన్ గుర్తుకు ఓటు వెయ్యండి ఎమ్మిగనూరు ప్రగతికి పాటుపడుతుంది.. ఎవరికి అవకాశం అందించినా ఇంత వరకు జరిగిన పనులేంటి.. వైకాపా పాలనతో జరిగిన పనులేంటిఅనేది ఒక్కసారి బేరూజు వేసుకోండి ఓటు వేసేముందు ఆలోచించి పేదల అభివృద్ధికై పాటుపడే జగనన్న పాలన కోసం అత్తమ్మ బుట్టా రేణుకతో పాటు బివై రామయ్య కు రెండు ఓట్లు ఫ్యాన్‌పై బటన్ నొక్కండి అంతే చాలు జగనన్న పాలనతో మరో మారు సంక్షేమం ఇంటికే చేరుతుంది అంటూ బుట్టారేణుక కోడలు సాహితీ 19వ వార్డులో గురువారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ పూజేశ్వరీ, ఇంచార్జ వీరేంద్రలతో పాటు మహిళలు పెద్దెత్తున స్వాగతం పలికారు. ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆదుకున్న జగనన్న బాటలో అత్తమ్మ కూడా మీకుటుంబాలను ఆదుకుంటుందని అందుకే మీరంత ఒక్క అవకాశం అందించి చూడాలి అంటూ ఓటర్లను కోరారు.

టిడిపిలో చేరిన

# గోవర్ధనగిరి వారధి కుటుంబసభ్యులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన గోవర్ధనగిరి వారధి కుటుంబ సభ్యులు వైకాపాను వీడి గురువారం మాజీ డిప్యూటి సిఎం కేఈ.కృష్ణమూర్తి సమక్షంలో టిడిపిలో చేరారు. అనంతరం వారికి కేఈ.కృష్ణమూర్తి టిడిపి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల మాజీ ఎంపిపి ఎల్ఈ.జ్ఞానేశ్వర్‌గౌడ్, బోయ శ్రీనివాసులు, వడ్డె మద్దిలేటి, నామాల రంగడు, రామచంద్రుడు, ఎస్ఈ రంగడుల ఆధ్వర్యంలో కంభాలపాడు గ్రామంలోని కేఈ స్వగృహం నందు వారధి కుటుంబ సభ్యులు నడిపి వెంకటస్వామి, రామదాసు, పెద్ద మాదన్న, పోతుగల్లు గోపాల్, చిన్నమాదన్న, పరమేష్, వెంకటేష్, గుడిపాటి గోపాల్ కుమారుడు శ్రీనివాసులు, రమేష్, మధుసూదన్, పరమేష్(సిద్దు), మహేష్, వెంకటేష్, సమర, పెద్ద వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, మధు, శేఖర్, హరి తదితరులు పార్టీలో చేరారు.



కేఈ సమక్షంలో టిడిపి కండువాలు కప్పుకున్న వారధి కుటుంబ సభ్యులు

ప్రజా సేవ కోసమే

# రాజకీయాల్లో ఉన్నా : టీజీ భరత్



టీడీపీలో చేరుతున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ప్రజా సేవ కోసమే తాను రాజకీయాల్లో ఉన్నట్లు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. గురువారం నగరంలోని ఆయన కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్‌రజాక్ ఆధ్వర్యంలో 46వార్డుకు చెందిన వైసీపీ నేతలు రామరాజు, సులేమాన్, నాగరాజు, అంజి టీడీపీలో చేరారు. అనంతరం విద్యానగర్‌కు చెందిన కిరణ్, అనంతమ్మ, అజయ్, మాధవిలు లలితమ్మ, రాజేష్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. టీజీ భరత్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీలో చేరిన వారందిరకీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. కులం, మతం పక్కన పెట్టి కర్నూలు ప్రజల సేవలో తామున్నామన్నారు. 40ఏళ్లుగా కర్నూలులో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. ఎన్నికలకు 45రోజుల ముందు ఓ వ్యక్తి వచ్చి గెలిపించడం సేవ చేస్తామంటే నమ్మవద్దన్నారు. వచ్చే ఎన్నికల్లో కర్నూలు ప్రజలకు తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం కర్నూలు ఎంపీ అభ్యర్థి నాగరాజు మాట్లాడుతూ కర్నూలు నగరం సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని, టీజీ భరత్‌ను గెలిపిస్తే ప్రజలకు ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రతి ఊరు, వాడ అభివృద్ధి చెయ్యడం

# నా కర్తవ్యం

- ★ అవకాశం ఇవ్వండి.. అందుబాటులో ఉంటూ సహకారం ఇస్తా
- ★ చంద్రబాబు కూటమి ఓటమే మీ ముందున్న లక్ష్యం
- ★ జగనన్నది సంక్షేమం, అభివృద్ధి మంత్రం
- ★ బాబు అండ్ కో ది స్కాంల దోపిడి
- ★ ఏది మంచి చేసిన ప్రభుత్వమో తెలుసుకుని ఓటెయ్యండి
- ★ వైకాపా అభ్యర్థి బుట్టా, సీనియర్ నేత ఎర్రకోట , రుద్రగౌడు

**ఎమ్మిగనూరు , మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ప్రతి ఊరు, వాడలను అభివృద్ధి బాట పట్టించడమే నాముందున్న ప్రదాన కర్తవ్యం అని , అవకాశం అందించి చూడండి మీ చెంతనే ఉంటూ పాలన అంటే ఎలా ఉంటుందో చేసి చూపుతాం అంటూ ఎమ్మిగనూరు వైకాపా అభ్యర్థి బుట్టా రేణుక , సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి, వీరశైవ లింగాయత్ చైర్మన్ వై. రుద్రగౌడు లు పేర్కొన్నారు. గురువారం ఎమ్మిగనూరు మండలం కందనాతి, కడివెళ్ల, ఏనుగుబాల, దైవందిన్నె గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో బాగంగా రోడ్డుషోలు చేపట్టారు.. ఇందుకు ఆయా గ్రామాల్లో వారికి అపూర్వ స్వాగతం అందివచ్చింది.. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట సహాయ సహకారాలతో ఎన్నికల బరిలో ఉన్న రేణుకమ్మ గెలుపు మనందరి సంక్షేమంతో పాటు మన ఊర్లు, మన వీధులు బాగుపడతాయన్నారు. పేదరిక నిర్మూలన కోసం నవరత్నాలు అందించి ప్రతి ఇంట ఆర్థిక భరోసాను అందించిన జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకుందాం అన్నారు. జగనన్న మళ్లీ రావాలంటే బంద్రబాబు మోసాల కూటమిని ఓడించడమే ప్రదానంగా మన ముందున్న



లక్ష్యం అన్నారు. చంద్రబాబుది స్కాంలతో దోచుకునే కూటమి అవ్వగా ప్రజలకు మంచి చెయ్యడం తన ప్రదాన ఎజెండా పెట్టుకున్న సంక్షేమాభివద్ధి నేత జగనన్నకు పట్టం కట్టడంతో మరోమారు అదే సంఓమంతో పాటు అభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు అందివస్తాయన్నారు. 2014 ఎన్నికల్లో 600 హామీలు ఇచ్చిన బాబు ఏ ఒక్క హామీని అందించలేక పోయ్యారన్నారు. మూడుప్రాంతాల అభివృద్ధి అంటూ విశాఖ నుండి పాలన రాజధాని, అమరావతి శాసన రాజధాని, కర్నూలు న్యాయ రాజధానిగా ఏర్పాటుకు సిద్ధం అని చెప్పిన జగనన్నకు వెన్నంటి నిలబడి కర్నూలు జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలన్నారు. ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని గెలిపించుకుంటే ఇప్పటివరకు ఎలా ప్రజలను దోచుకుని .. దాచుకున్నారో అలానే మరోమారు దోచుకునేందుకు ముందుంటారన్నారు. ఏ ప్రభుత్వం వల్ల మంచి జరిగిందో గుర్తించి ఈ నెల 13 వతేదిన రెండు ఓట్లు



ఫ్యానప్ గుర్తుకు వెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ బసిరెడ్డి, సోగనూరు బీమిరెడ్డి జానకిరామిరెడ్డి, ఎంపిపి కేవన్న, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.